ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 05-01- 2025 సంపుటి: 15 , సంచిక: 277, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### వ్యవసాయ యోగ్యం కాని

# భూమికి భరోసా ఇవ్వం

## సాగు యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు



- భూమి లేని రైతు కుటుంబాలకు ఏటా 12 వేలు
- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా పథకం
- రేషన్ కార్డులు లేనివారికి నూతన కార్డులు
- ఈ 3 పథకాలు ఈ నెల 26 నుంచి అమల్లోకి
- క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సీఎం

**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీంతోపాటు భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఈ మూడు పథకాలను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలు చేస్తామని ప్రకటించారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సచివాలయంలోని క్యాబినెట్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన దాదాపు మూడు గంటలపాటు మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం క్యాబినెట్ భేటీ వివరాలను మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వివరించారు. సీఎం మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఈ నూతన సంవత్సరంలో మంచి జరగాలని, ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లోభాగంగా 'రైతు భరోసా' ఒకటి. దీనిపై ఎవరికి వారే ఊహించుకుని రకరకాల సమాచారంతో రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఆ గందరగోళాన్ని దూరం చేస్తూ రైతులకు ఒక శుభవార్త వినిపించాలని నిర్ణయించాం. 'రైతు భరోసా' పథకం కింద వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ పెట్టుబడి సాయం అందజేస్తాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా రూ.10 వేలు ఇస్తే..

తరువాయి 2వ పేజీలో...



# హైడ్రా గ్రీవెన్స్

## సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్ ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. జనవరి 6 నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్.. తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది.

తరువాయి 2వ పేజీలో...

### రోడ్డు ప్రమాదాల్లో రోజుకు

# 20 మంది మృతి

- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించండి
- కలెక్టర్లతో సమీక్షలో మంత్రి పొన్నం



**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల్లో ప్రతి రోజూ రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. రోడ్డు భద్రతా విభాగంతోపాటు పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసినప్పుడే ఈ పరిస్థితిలో మార్పు వస్తుందన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు జిల్లాల్లో అవగాహన సదస్సులు, వర్క్‌షాపలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కాలేజీలు, గురుకులాలు, వృత్తి శిక్షణ సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు.. బీసీ సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ పథకాలకు అవసరమైన నిధులు కేటాయించేందుకు నిర్దుష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. కాగా ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం కేక్ కట్ చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఎకరానికి 12 వేలే ఇస్తామనడం దుర్మార్గం

- రైతు భరోసాపై కాంగ్రెస్ దగా
- కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ : భరోసా పేరుతో రైతులకు ఎకరాకు రూ. 12వేలే ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం అన్నదాతలను దగా చేయడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం, ఆ తర్వాత ప్రజలను దారుణంగా మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ప్రకటించిన మ్యానిఫెస్టోలో ప్రతి రైతుకు, కౌలు రైతుకు ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. గతంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో రైతులు ఎకరాకు మరో రూ. 2 వేలు నష్టపోయి నట్లయిందన్నారు. భరోసా మొత్తాన్ని ఎంత మంది రైతులకు చెల్లిస్తారో ప్రకటించకపోవడం విడ్డూరమని సంజయ్ చెప్పారు. మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా వెంటనే రూ. 15 వేలు ఇవ్వకపోతే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వంలో ఉద్యమం చేసి, ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు.

# 'తెలుగు'లో చదివితే ఉద్యోగాలు రావన్నది అపోహ

## ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులను పూర్తిగా తెలుగు మాధ్యమంలో బోధించేందుకు పెద్ద ఎత్తున కృషి జరగాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిలషించారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పదకోశాలు తెలుగులో మరిన్ని రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆంగ్లం మోజులో పడి తెలుగును నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదన్నారు. తెలుగు మీడియంలో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహను వీడాలన్నారు. చైనా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాల్లో ఆయా దేశాల మాతృ భాషల్లోనే విద్య, పరిపాలన సంబంధిత వ్యవహారాలను కొనసాగిస్తూనే అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల సందర్భంగా శనివారం హైటెక్స్‌లోని నోవొటెల్ హోటల్ వేదికగా సాగుతున్న రెండో రోజు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తెలుగు అధికార భాషగా కొనసాగించడంపై మరింత శ్రద్ధ పెట్టాలని కిషన్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో కొనసాగేలా చొరవ చూపాలన్నారు. న్యాయస్థానాల్లో వాదోపవాదాలు, తీర్పులు సైతం మాతృభాషల్లో వెలువరించాలన్న సంకల్పానికి కేంద్రం పూర్తి మద్దతు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా మోదీ ప్రభుత్వం మాతృభాషలకు పెద్ద పీట వేసిందని, భారతీయ భాషల్లో ఉన్నత విద్య పాఠ్య ప్రణాళికలను, పాఠ్యపుస్తకాలను రూపొందించేందుకు కృషి చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు.

# కేంద్రంలో చక్రం తిప్పుతాం

## చంద్రబాబు, నితీశ్‌లా మనకూ ఒక రోజు వస్తది

### ఫార్ములా-ఈ కేసులో విచారణకు హాజరవుతా - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల, జనవరి 4: "పది, పదిహేను మంది ఎంపీలతో నితీషకుమార్, చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పుతున్నారు. వారిలాగే మనకూ ఒక రోజు వస్తుంది. తప్పకుండా కేంద్రంలో చక్రం తిప్పుతాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న, చిన్న పొరపాట్ల వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయామని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏ కారణంతోనే మంచి వాళ్లను ప్రజలు కాదనుకుని, అటు బీజేపీకి, ఇటు కాంగ్రెసకు ఎనిమిదేసి చొప్పున సీట్లు ఇచ్చారన్నారు. సంవత్సరం గడిచినా కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులు గుండుసున్నా అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చి నాలుగు వందల రోజులు గడిచినా.. ఆరు గ్యారెంటీలకు దిక్కు లేకుండా పోయిందని విమర్శించారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు రైతు భరోసాకు రైతుల నుంచి ప్రమాణ పత్రాలు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతు బంధు కోసం ఎవరికీ దండం పెట్టలేదని, దరఖాస్తు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగులకు, ఐటీ కట్టేటోళ్లకు భరోసా కట్ చేస్తానని చెప్పడం సరికాదన్నారు. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అన్నట్టుగా పరిస్థితి ఉందన్నారు. మొహం బాగ లేక అద్దం పగులగొట్టినట్లు.. పరిపాలన చేతకాక రాష్ట్ర పరిస్థితి బాగా లేదని చెబుతున్నారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలపై ప్రతి నెలా ఒక్కో కార్యక్రమం పెట్టుకుందామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసే బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా గులాబీ దండుదేనని అన్నారు. న్యాయ నిపుణుల సూచన మేరకు ఫార్ములా-ఈ కేసులో విచారణకు హాజరవుతానని తెలిపారు. ఏసీబీ, ఈడీ పెట్టినవి తప్పుడు కేసులేనని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా తనపై ఆరు కేసులు పెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గెలిస్తే సీఎం రేసులో కేటీఆర్, కవిత ఉంటారంటూ జరుగుతున్న ప్రచారం తప్పని, కొందరు బుద్ధి తక్కువవాళ్లు చేసే ఇలా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, కచ్చితంగా అవుతారని పేర్కొన్నారు. మేడిగడ్డ కొట్టుకుపోవాలని, కేసీఆర్‌కు చెడ్డపేరు రావాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. సంవత్సరం గడిచినా బ్యారేజీకి ఎందుకు మరమ్మతు చేయడం లేదని, బ్యారేజీని వీళ్లే ఏదో చేశారని తనకు అనుమానం ఉందని అన్నారు.

# హెచ్‌ఎంపీవీపై భయం వద్దు

- రాష్ట్రంలో ఒక్క కేసు కూడా లేదు: వైద్య, ఆరోగ్య శాఖ



**హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):** హెచ్‌ఎంపీవీ (హ్యూమన్ మెటానిమో వైరస్) అనే వైరస్ కరోనా మాదిరిగా చైనాలో విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. తెలంగాణలో ఇప్పటి వరకు హెచ్‌ఎంపీవీ కేసు ఒక్కటి కూడా నమోదు కాలేదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి శనివారం ఓ ప్రకటన జారీ చేసిన వైద్య, ఆరోగ్య శాఖ.. శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యల వ్యాప్తి నేపథ్యంలో ప్రజలకు పలు సూచనలు చేసింది. ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్న వారు తక్షణమే మాస్కులు ధరించాలని కోరింది. జలుబు, దగ్గు వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించింది. అస్వస్థతకు గురైన వారు ఇంటికి పరిమితమవ్వాలని కోరింది. కరచాలనాలు వద్దని, అనారోగ్యంతో ఉన్న వారికి దూరంగా ఉండాలని ప్రజలకు సూచించింది.

**చైనా వైరస్ సీజనల్ సమస్యే : కేంద్రం**

హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తితో చైనాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి సీజనల్ సమస్యేనని, ఆందోళన చెందాల్సినది ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హెచ్‌ఎంపీవీ ముప్పుపై అంచనాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస నేతృత్వంలో శనివారం ఓ కీలక సమావేశం జరిగింది. ఇన్‌ఫ్లూయెంజ వైరస్, ఆర్ఎస్వీ, హెచ్‌ఎంపీవీ వ్యాప్తి ఈ సీజన్‌లో చైనాలో సాధారణమేనని సమావేశంలో పాల్గొన్న బృందం తేల్చిందని ప్రభుత్వం ప్రకటించింది. అయినప్పటికీ చైనాలో పరిస్థితిని సమీక్షిస్తున్నామని వెల్లడించింది.

## కలం కౌంటర్



## వ్యవసాయ యోగ్యం కాని

# భూమికి భరోసా ఇవ్వం

మొదటి పేజీ తరువాయి...

మా ప్రభుత్వ ప్రజా పాలనలో ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించింది" అని సీఎం రేవంత్ వివరించారు.

**భూమి లేనివారికి ఏడాదికి రూ.12 వేలు**

తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుని జీవించే భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున సాయం చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు చెప్పారు. రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన కార్డులు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకాలన్నీ ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

**అలాంటి భూములకు రైతుభరోసా ఇవ్వం**

వ్యవసాయ యోగ్యంకాని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "రాళ్లు, రప్పలు, గుట్టలు ఉన్న భూములు, రోడ్లు, మైనింగ్ కింద పోయిన భూములకు, నాలా కన్వర్షన్ కింద రియల్ ఎస్టేట్‌గా మారిన భూములకు, పరిశ్రమలకు తీసుకున్న భూములకు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసాను వర్తింపజేయం. ఇందులో ఎలాంటి గందరగోళ ఉండాల్సిన పనిలేదు. దీనికి సంబంధించి మా రెవెన్యూ అధికారులు గ్రామాలవారీగా సమాచారాన్ని సేకరించి, గ్రామసభల ద్వారా ప్రజలకు వివరిస్తారు. పరిశ్రమలుగా, రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిన, ప్రభుత్వం సేకరించిన భూములకు ఇకపై రైతు భరోసా ఇవ్వడం జరగదు. గతంలో ధరణి లోపాల వల్ల ఇలాంటి కొన్ని భూములకు కూడా రైతుబంధు సొమ్ము అందింది. ఇలాంటి భూముల విషయంలో ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి ఆ వివరాలు అందించడం ద్వారా సహకరించాలని కోరుతున్నాను. ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, వెసులుబాటును దృష్టిలో పెట్టుకుని గతంలో రైతుబంధు కింద ఇచ్చిన రూ.10 వేల నుంచి మా రైతు భరోసా కింద రూ.12 వేలకు పెంచాం. అదే విధంగా భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు కూడా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, పేదలకు పంచడం అనే భావనతో.. ఎంత వెసులుబాటు ఉంటే అంత వెసులుబాటుతో రైతులకు మేలు చేయాలన్నదే మా ఆలోచన. ఈ పథకాలను జనవరి 26 నుంచి అమలు చేయాల్సి ఉన్నందున.. ప్రస్తుతం అధికారుల వద్ద ఉన్న సమాచారం మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గతంలో ఏం జరిగిందో వెనక్కి వెళ్లి చూస్తే... కేసీఆర్ కుటుంబం వెయ్యి సంవత్సరాల జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుంది. వాటికంటే భవిష్యత్తులో నిజమైన రైతులకు మేలు చేయాలన్నదే మా ప్రభుత్వ విధానం. వ్యవసాయ యోగ్యమైన ప్రతిఎకరాకు రైతుభరోసా వస్తుంది"అని అన్నారు.

**'పాలమూరు-రంగారెడ్డి'కి జైపాల్‌రెడ్డి పేరు**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్ర మంత్రి, దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అంతేకాకుండా జూరాల నుంచి కృష్ణా జలాలను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు తరలించడానికి వీలుగా కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యామ్నాయాలను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని నియమించాలని నిర్ణయం తీసుకుంది. ఎక్కడ నీటి లభ్యత ఉంది, ఎక్కడి నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది, ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి.. అనే విషయాలతోపాటు ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుంది. ఇక సంగారెడ్డి జిల్లాలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు కాలువకు మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహ పేరు పెట్టాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి ఉపనది అయిన మంజీరాపై 30 టీఎంసీల సామర్థ్యంతో 1979లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా.. 1989లో నిర్మాణం పూర్తయింది.

**కారుణ్య నియామకాలకు మోక్షం..**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర క్యాబినెట్ శనివారం ఆమోదం తెలిపింది. మొత్తం 588 కారుణ్య నియామకాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ శాఖలో పనిచేస్తూ అనారోగ్యం, ఇతర కారణాలతో 588 మంది సిబ్బంది మరణించగా.. వారి కుటుంబ సభ్యులకు ఆ ఉద్యోగాలు కల్పించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందుకు మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారంటూ కారుణ్య నియామకం పొందే అభ్యర్థులు ఆమెకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ములుగు జిల్లా కేంద్రాన్ని మునిసి పాలిటీగా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీగా ఉన్న ములుగును మునిసిపాలిటీగా మారుస్తూ 2022లోనే అసెంబ్లీ తీర్మానం చేసినా.. బిల్లులో పలు లోపాలు ఉండడంతో నాటి గవర్నర్ ఆమోదించలేదు. ప్రస్తుత మంత్రివర్గం ఆ బిల్లును రీకాల్ చేసి ఆమోదం తెలపడంతో ములుగు మునిసిపాలిటీగా అవతరించేందుకు మార్గం సుగమమైంది. దీంతోపాటు ప్రస్తుతం మునిసిపాలిటీగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని మునిసిపల్ కార్పొరేషన్‌గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను కలిపి కొత్తగూడెం కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయనున్నారు.

**నార్లాపూర్ రిజర్వాయర్ అంచనాల సవరణకు ఆమోదం**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన 6.4 టీఎంసీల సామర్థ్యం కలిగిన నార్లాపూర్ రిజర్వాయర్ సవరణ అంచనాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలుత రూ.884 కోట్లతో దీన్ని చేపట్టగా.. ఆ తర్వాత రూ.1448 కోట్లకు సవరించారు. తాజాగా రూ.1784 కోట్ల సవరణ అంచనాలకు ఆమోదముద్ర వేశారు. ఇదే పథకంలోని ప్యాకేజీ-3 నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని తీసుకెళ్లే ఓపెన్ కెనాల్ సవరణ ప్రతిపాదనలు నిబంధనల ప్రకారం లేని క్రమంలో.. మంత్రివర్గం వాటిని తిరస్కరించింది. మరోవైపు డిండి ఎత్తిపోతల పథకంలో రూ.1788.89 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుంచే నీటిని తరలించే(ఏదుల-డిండి) అలైన్‌మెంట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో ఏదుల నుంచి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు.

# పోలవరం ముంపుపై ఐఐటీహెచ్‌తో అధ్యయనం

## నెలలో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

### గోదావరి-బనకచర్ల అనుసంధానంపై అభ్యంతరాలు ఏపీ సీఎస్ దృష్టికి తీసుకెళ్లాలి

### కేంద్ర జలశక్తి శాఖకు ఫిర్యాదు చేయాలి - అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం




హైదరాబాద్, జనవరి 4 : ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో తెలంగాణలో ఏర్పడే ముంపుపై ఐఐటీ హైదరాబాద్‌తో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి నెల రోజుల్లో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఐఐటీ హైదరాబాద్‌తో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని నిర్దేశించారు. శనివారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్‌తో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో 954 ఎకరాలు ముంపునకు గురవుతాయని, అంతేకాకుండా భద్రాచలం ఆలయంతోపాటు మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌పై ప్రభావం పడే అవకాశాలున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయించాలన్నారు. 1986లో గోదావరికి 27 లక్షల క్యూసెక్కుల వరద వస్తే.. భద్రాచలం వద్ద 76.5 అడుగుల ఎత్తుతో నది ప్రవహించిందని, అదే 2022 ఆగస్టులో 24.50 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. 71 అడుగుల ఎత్తుతో గోదావరి ప్రవహించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 2022లో వచ్చిన వరదతో ఏకంగా 106 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, 16 వేల ఇళ్లు నీట మునిగాయని వివరించారు. 1986లో వచ్చిన వరద కన్నా 2022 ఆగస్టు వరద తక్కువే ఉన్నప్పటికీ ముంపు తీవ్రత అధికంగా ఉందని గుర్తు చేశారు. దాంతో సమగ్ర అధ్యయనం కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సర్వే చేసి, ఒక అభిప్రాయానికి రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల అనుసంధానాన్ని కూడా అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వరద జలాల ఆధారంగా ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని, దీనికి ఇప్పటిదాకా ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. అనుమతుల కోసం ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించిందని చెప్పారు. దీంతో ఈ విషయంలో అభ్యంతరాలు ఏమున్నా ఏపీ సీఎస్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే.. వ్యతిరేకిస్తూ కేంద్ర జలశక్తి శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు.

**కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు: సీఎం రేవంత్**

హైదరాబాద్, జనవరి 4: కార్పొరేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సచివాలయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌లను డిప్యూటీ భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సర్కారీ బడుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. కాగా, యాదగిరిగుట్టలో వచ్చే నెల 19 నుంచి 23 వరకు నిర్వహించే సుదర్శన దివ్యవిమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. సచివాలయంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఆహ్వానం అందజేశారు. కాగా, అజ్మీర్ దర్గాకు ప్రభుత్వం తరఫున సీఎం చాదర్ సమర్పించారు. మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా, ముస్లిం మత పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌లో పేలుడు

### ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు - యాదాద్రి భువనగిరి జిల్లా పెద్దకందుకూర్‌లో ఘటన

యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్‌లోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో శనివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా, మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. శనివారం ఉదయం 9.45 గంటల ప్రాంతంలో పీఆర్‌డీసీ విభాగం-3లోని (ఎంటీవీ) మెగ్నీషియం, టెఫ్లాన్, వైటాన్ అనే మూడు రసాయన పదార్థాలను (మొత్తం 450 గ్రాములు) కొలిచే సందర్భంలో భారీ పేలుడు సంభవించింది. ఈ సమయంలో విధులు నిర్వహిస్తున్న జనగాం జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన మార్క కనకయ్య (54) మృతి చెందగా.. యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్, వగపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు, వేణుగోపాల్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో హుటాహుటిన వారిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్‌స్టేషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఎంటీవీ రసాయన పదార్థాలను కొలిచే సందర్భంలో గ్యాస్ ఎనర్జీతో పేలుడు సంభవించిందని కంపెనీ ఆపరేషన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ విభాగంలో 16 మంది పనిచేస్తుండగా.. 10మంది కార్మికులు భోజనానికి బయటికి వచ్చారని, మరో నలుగురు అక్కడే ఉండి విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ తర్వాత ప్రమాదానికి కారణాలు వెల్లడిస్తామన్నారు. కాగా, మృతిచెందిన కార్మికుడు కనకయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తుండగా.. కుమార్తె లండన్‌లో ఉద్యోగం చేస్తున్నారు. కనకయ్య 30 ఏళ్లుగా ఈ కంపెనీలో పని చేస్తున్నాడు.



**ఇప్పటివరకు నలుగురి మృత్యువాత..**

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీని 1985లో స్థాపించారు. నాటి నుంచి ఇప్పటి వరకు పలుమార్లు ప్రమాదాలు జరిగాయి. 2011లో పేలుడు సంభవించినప్పుడు ఇద్దరు కార్మికులు, 2019లో మరో కార్మికుడు, ప్రస్తుత ప్రమాదంలో కనకయ్య మృతిచెందారు. దీంతో కార్మికుల్లో కొంత వరకు భయాందోళన మొదలైంది. ఈ కంపెనీ ప్రధానంగా ఎంటీవీని ఉత్పత్తి చేసి భారత రక్షణ దళాలకు సరఫరా చేస్తుంది.

**చర్యలు తీసుకుంటాం: బీర్ల అయిలయ్య**

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌లో పేలుడువిషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఘటనా స్థలానికి చేరుకొని కంపెనీ డైరెక్టర్ దుర్గాప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంపెనీ కేవలం లాభాలకోసం చూస్తుందే తప్ప కార్మికుల భద్రతను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అనంతరం భువనగిరిలో చికిత్స పొందుతున్న కార్మికులను ఆయన పరామర్శించారు. కాగా పేలుడు విషయం తెలుసుకున్న స్థానిక ఏసీపీ రమేషకుమార్ ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# హైడ్రా గ్రీవెన్స్

మొదటి పేజీ తరువాయి...

ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

# చట్టసభల్లో మహిళల సంఖ్య పెరగాలి

### - ఎన్ని కష్టాలు ఎదురైనా రాజకీయాల్లో రాణించాలి

### - ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభ మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్ : రాజకీయాల్లో మహిళలు రాణించడం అంత సులువు కాదని, ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని మహిళలు రాజకీయ రంగంలో రాణించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాధాన్యం పెరగాలని ఆకాంక్షించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో భాగంగా శనివారం జరిగిన మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో డీకే అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఈ రంగంలో నిలదొక్కుకునేందుకు తాను ఎంతో శ్రమించాల్సి వచ్చిందని తెలిపారు. కుటుంబాన్ని, నియోజకవర్గ ప్రజలను, పార్టీ కేడర్‌ను సమన్వయం చేసుకోవడం మహిళలకు చాలా కష్టమన్నారు. రాజకీయాల్లో అడుగడుగునా అవమానాలు సర్వసాధారణమని, వాటన్నింటితో పోరాడి మహిళలు రాజకీయాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రాలుగా విడిపోయినా భాషాపరంగా కలిసున్న తెలుగువారిని ఐక్యం చేసేందుకు ప్రపంచ తెలుగు సమాఖ్య చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని కొనియాడారు. ఇక, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్లా మాట్లాడుతూ.. మద్రాసులో పుట్టి, పెరిగినా వృత్తిరీత్యా అమెరికాలో కొన్నేళ్లు ఉన్నా.. తెలుగు భాష, సాహిత్యం, సంగీతాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. 1996లో భారత్ బయోటెక్‌ను స్థాపించిన తాము దేశం వ్యాక్సిన్లను దిగుమతి చేసుకునే అవసరం లేకుండా చేశామని చెప్పుకునేందుకు గర్విస్తున్నానని తెలిపారు. బయోటెక్నాలజీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అమ్మాయిలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, విశాక ఇండస్ట్రీస్ ఎండీ సరోజ వివేకానంద, పుల్లారెడ్డి విద్యాసంస్థల నిర్వాహకురాలు విద్యారెడ్డి, ఎలికో హెల్త్‌కేర్ సర్వీసెస్ ఎండీ వనిత దాట్ల, టోయర్స్ గ్రూప్ డైరెక్టర్ యర్రంశెట్టి పద్మజ, ప్లాటో గ్రీన్ టెక్ సీటీవో రైటా మోచర్ల (ఫిన్లాండ్‌కు చెందిన యువతి) తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు. పారిశ్రామిక రంగంలో మహిళలు మరింతగా రాణించడానికి అనుకూలమైన విధానాలు, వెసులుబాట్లు కల్పించాలని వారంతా అభిలాషించారు.




# చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి..

### - అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ




హైదరాబాద్ : చైనాలో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ విస్తరిస్తున్నది. దాంతో పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో జనం చేరుతున్నారు. రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ వైద్యారోగ్యశాఖ సైతం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. ఇప్పటి వరకు హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని.. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న వారంతా సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. కొవిడ్ మహమ్మారి తర్వాత చైనాలో హ్యూమన్ మెటాన్యూమో వైరస్ కేసులు భారీగా రికార్డువుతన్నాయి. బాధితులతో దవాఖానలు కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉండగా.. కొవిడ్-19 తర్వాత హెచ్‌ఎంపీవీ రూపంలో మరో ఆరోగ్య సంక్షోభం మొదలవబోతున్నదా భయాందోళనలు నెలకొన్నాయి. హ్యూమన్ మెటాన్యూమో వైరస్‌ను తొలిసారిగా 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తదితర లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా సమస్యలకు దారి తీస్తాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. అయితే, హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్‌పై ఆందోళన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య సంస్థ డైరెక్టర్ అతుల్ గోయెల్ పేర్కొన్నారు. వైరస్ దేశంలోకి ప్రవేశించలేదని.. అయితే, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చైనాలో వ్యాపిస్తున్న ఈ వైరస్ పట్ల ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాధారణ జలుబుకు కారణమయ్యే శ్వాసకోశ వైరస్ మాదిరిగానే హెచ్‌ఎంపీవీ ఉందని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధిపతి అయిన డాక్టర్ అతుల్ గోయెల్ పేర్కొన్నారు. ఈ వైరస్ వల్ల పిల్లలు, వృద్ధుల్లో ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. అయితే సాధారణంగా చలికాలంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి పెరుగుతుందన్నారు. దగ్గు లేదా జలుబు తదితర లక్షణాలు ఉంటే, ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రస్తుతం ఆందోళన పడాల్సిన అవసరం లేదని.. ఆసుపత్రులతోపాటు అత్యవసర వైద్య సామగ్రిని సన్నద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, జనవరి 5, 2025




## జిల్లాలో ఆర్బీఐ క్యాలెండర్ ఆవిష్కరణ



జగిత్యాల జనవరి 04 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్బీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ఎండి) మరియు సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించడానికి ముఖ్యమైన సందేశాలను అందించారు. బ్యాంకింగ్ సేవలు మరియు సదుపాయాలను సక్రమంగా ఉపయోగించుకోవడం, అలాగే డిజిటల్ పేమెంట్స్, ఫైనాన్షియల్ లిటరసీ, మరియు బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు ఆర్బీఐ యొక్క సేవల గురించి అవగాహన పెరగడంతో పాటు, ఫైనాన్షియల్ పరిపక్వతకు దారితీసే సూచనలు చేయబడినవి.

## పొలంలో వరి నారుతో సీఎం పేరు ప్రదర్శన

**- సీఎం పై అభిమానాన్ని చాటుకున్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు శోభారాణి**

జగిత్యాల జనవరి 04 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని పొలంలో వరి నారుతో చాటి చెప్పిఅందరికి ఆదర్శంగా నిలిచారు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి.... శోభారాణి ప్రతి సారి తన పొలంలో కాంగ్రెస్ నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి పేర్లను పొలంలో తానే స్వయంగా వరి నారుతో రాస్తూ కాంగ్రెస్ పార్టీలోని నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకుంటున్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి మాజీ సర్పంచ్, పెగడపల్లి మాజి జడ్పిటీసి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి శనివారం వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తుండగా తన ఆలోచనకు పదునుపెట్టి ప్రతి ఏడు లాగానే ఈ సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి సీఎం అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తెలంగాణలో ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా పిదప మహిళాలకు ఉచిత రవాణా సౌకర్యం , నూతన ఉ



ద్యోగాల నియామకాలు, రైతులకు 2 లక్షల రుణమాఫీ, 500 లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న సీ ఎం ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేయడానికే తాను పొలంలో రేవంత్ రెడ్డి పేరును ప్రదర్శించానని శోభారాణి తెలిపారు. శోభారాణిని కాంగ్రెస్ శ్రేణులతో పాటు, ప్రజలు నేటిజన్లు అభినందించారు.

## హుస్సేన్ మియా పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి,జనవరి 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కాకతీయ కాలువ నుండి పెద్దాపూర్ చెరువును నింపడం ద్వారా హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత పంట పొలాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. శనివారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని చెరువును ఆయన పరిశీలించారు. కాకతీయ కాలువ రేవెల్లె క్రాస్ రెగ్యులేటరీ సిఆర్ నుండి డి–83 కెనాల్ ద్వారా పెద్దాపూర్ చెరువును నింపి, చెరువు ముత్తడి ద్వారా నీటిని హుస్సేమియా వాగులోకి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా హుస్సేమియా వాగు పరివాహక ప్రాంతంలోని రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ మేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ, ఈఈ తదితర అధికారులను ఎమ్మెల్యే చరవాణి ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి వేణుగోపాల్ రావు, గండు సంజీవ్, బొజ్జ శ్రీనివాస్, కొమ్ము పోచలు, సిరికొండ కొమురయ్య, బండి స్వామి, జక్కని శంకరయ్య, పెసర స్వామి, చెరుకు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే

**- కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు**





మెట్ పల్లి : ప్రతినిధి జనవరి 04 (ప్రజా కలం)పట్టణంలోని 9వ వార్డు సుల్తాన్ పుర ఏరియా లో గల 100 కెవి ట్రాన్స్ఫార్మర్ లోడ్ ఎక్కువై ఇబ్బందికి గురి కావడంతో వార్డు ప్రజలు స్థానిక 9వ వార్డ్ కౌన్సిలర్ మొరపు గంగాధర్ దృష్టికి తీసుకురావడంతో కౌన్సిలర్ మొరపు గంగాధర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనితో ఎమ్మెల్యే ఏ.డి తో మాట్లాడగా శనివారం సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు 160 కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ అమర్చారు. 9వ వార్డులో గల ఉన్న విద్యుత్ సమస్య సంబంధిత కౌన్సిలర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్ అమర్చినందుకు ఏ.డి మనోహర్, టౌన్–2 ఏ.ఈ రవి లకు ఏరియా లైన్మెన్ మొగిలయ్య కు జూనియర్ లైన్మెన్ రత్నాకర్ కు అధికారులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు సంబంధిత కౌన్సిలర్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్ర, శరీర, అవయవ దానాలకు ముందుకు రండి..

**- యువతకు సదాశయ ఫౌండేషన్ పిలుపు**

గోదావరిఖని, జనవరి 04 : (ప్రజా కలం ప్రతినిధి)

మరణానంతరం కూడా మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు




లింగమూర్తి అన్నారు. శనివారం రామగుండం టు డివిజన్ లోని మైండ్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లో నేత్ర, శరీర, అవయవదానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. మరణానంతరము నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవదానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీరదానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని, వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలన్నారు. శిక్షణ పొందిన 45 మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఓవర్ మెన్ లు మహేష్, సతీష్, సదాశయ ఫౌండేషన్ ఎనిమిదవ కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు, యోగా టీచర్ బాలన్న పాల్గొన్నారు. నేత్ర, అవయవ, శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి వాసు, నరహరి అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ - రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ - గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

జగిత్యాల జనవరి 04 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భోనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత




ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

మహిళల ప్రయాణి కుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసు కోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.

రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో, జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి,ఎస్ లత, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ,ఈఈ పి.అర్. రోడ్లు భవనాల శాఖ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా పర్యవేక్షించాలి..- జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని, జనవరి 04 : (ప్రజా కలం ప్రతినిధి)

సూపర్ వైజరీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పర్యవేక్షించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ఎస్) జె. అరుణ శ్రీ ఆదేశించారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. మల్కాపూర్ లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. రెండవ డివిజన్ ఇందిరమ్మకాలనీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు రాండమ్ చెక్ చేశారు. రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు



కలగకుండా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఎస్ఇ శివానంద్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఇఇ రామన్ తదితరులు వెంట ఉన్నారు.

# ఆర్థికంగా బలపడుతున్న భారత్

భారత్ బలపడుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. కొవిడ్‌తో కల్లోలంగా మారిన భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడుతోంది. ప్రపంచంలో అత్యధిక వేగంతో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత నిలవనుంది. పలు రంగాలూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. న్యూ ఇయర్ సందర్భంగా, దేశం ఆర్థిక రంగంలో ఉపశమనం కలిగించే వార్త ఇది. నవంబర్ 2024లో కోర్ సెక్టార్ 4 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రధాన రంగాలు 4 శాతం దిగువన కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య దాదాపు 8 శాతంగా ఉంది. ప్రభుత్వం వివిధ కోర్ సెక్టార్ గణాంకాలను వెల్లడించింది. ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, డిఫెన్స్, న్యూక్లియర్ ఎనర్జీ, స్పేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2024 సంవత్సరం భారతదేశానికి కీలకమైన సంవత్సరంగా గుర్తింపునిచ్చింది. పరివర్తన విధానాలు, ఆవిష్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానానికి నడిపించాయి. స్థిరమైన, సమ్మిళిత వృద్ధికి దోహదపడ్డాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఒఎ), బల్క్ డ్రగ్ పార్క్స్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధారితమైన 2024తో ముగిసిన దశాబ్దంలో భారతదేశ ఔషధ ఎగుమతులు 15 బిలియన్ల డాలర్ల నుండి 28 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బయోటెక్నాలజీ 2014లో 10 బిలియన్ల నుండి 2024లో జూఆ 130 బిలియన్లకు 13 రెట్లు విస్తరించింది. 2030 నాటికి 300 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకుంది. 2024లో పురోగతిలో భారత్ మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిత్రోమైసిన్, డ్రగ్-రెసిస్టెంట్ న్యుమోనియాకు వ్యతిరేకంగా విప్లవాత్మక చికిత్సను అందిస్తోంది. క్యాన్సర్ కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ అంఖీ-ఌ సెల్ థెరపీ అయిన ఔవలీఅంఖీ19 అందుబాటులోకి వచ్చింది. 30 సంవత్సరాల తర్వాత పెన్సిలిన్ ఉత్పత్తిని పునఃప్రారంభించడం భారతదేశ ఔషధాల స్వయం-విశ్వాసాన్ని బలపరిచింది. ప్రపంచవ్యాప్తంగా, ఔషధ సరఫరా సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం దక్షిణ కొరియా, అమెరికా, జపాన్, ఇఐ లతో పాటు బయోఫార్మాస్యూటికల్ అలయన్స్‌లో చేరింది. విప్లవాత్మక సంస్కరణలు 2024లో దేశీయ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు పెంచాయి. ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి. ఇక నవంబర్ 2024లో ఎనిమిది ప్రధాన మౌలిక సదుపాయాల రంగాల ఉత్పత్తి 4.3 శాతం క్షీణించింది. విశేషమేమిటంటే అక్టోబర్‌లో ఈ సంఖ్య 3.7 శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన, ఈ రంగాల ఉత్పత్తి వృద్ధి నవంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు, ఏడాది క్రితం ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కోర్ సెక్టార్‌లో పెద్ద క్షీణత కనిపించింది. నవంబర్ 2024లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించింది. బొగ్గు 7.5 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు-7.5 శాతం, ఎరువులు- 2.9 శాతం, ఉక్కు రెండు శాతం, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 4.8 శాతం, నమోదైంది. గతేడాది నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 10.9 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు 12.4 శాతం, ఎరువులు 3.3 శాతం, ఉక్కు 9.7 శాతం, విద్యుత్ 5.8 శాతం. సమీక్షలో ఉన్న నెలలో, సిమెంట్ ఉత్పత్తి పెరుగుదల వేగం 13 శాతానికి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో కీలకమైన మౌలిక రంగాల వృద్ధి రేటు 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.7 శాతంగా ఉంది. ఎనిమిది ప్రధాన ప్రాథమిక పరిశ్రమలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో 40.27 శాతం వాటాను కలిగి ఉంది. చీఫ్ ఎకనామిస్ట్, అదితి నాయర్, కోర్ సెక్టార్ పనితీరులో క్రమానుగత పెరుగుదల, ముఖ్యంగా సిమెంట్ ఉత్పత్తిలో బలమైన వృద్ధికి కారణమైందని అన్నారు. నవంబర్ 2024లో ఎఖ 5-7 శాతం వృద్ధి చెందుతుందని మేము భావిస్తున్నామని, ఇది ప్రధానంగా వేగవంతమైన మౌలిక సదుపాయాల రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు. కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ ఎ, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది. ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రా మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. అదే సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆవలూజూబ ఇంజనీర్లు, ంఎ, ఓఒ, సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు. దీనితోపాటు 2024లో ట్రెండ్ సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ) 2025లో మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని నెహ్రా పేర్కొన్నారు. ఈ రంగంలో డేటా అనలిస్ట్‌లు, డేటా ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి ఇతర ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ రానుంది. 2028 నాటికి ఒక్క ఉవని-ంఎ ఇండస్ట్రీలోనే ఏకంగా 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని ఆయన అంచనా వేశారు. జెనరేటివ్ ంఎ ఇంజనీర్, అల్గారిథమ్ ఇంజనీర్, ంఎ సెక్యూరిటీ స్పెషలిస్ట్ వంటి ఉవని-ంఎ జాబ్స్‌కు వేతనాలు గతేడాది కంటే భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇది దేశ జీడీపీలో 25-30 శాతం పెరుగుదలను సూచిస్తుంది.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య...



మల్లాపూర్ జనవరి 04 ( ప్రజా కలం ప్రతినిధి) మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ముత్యంపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై కోసన రాజు తెలిపిన వివరాల ప్రకారం ముత్యంపేట గ్రామానికి చెందిన బండారి మోహన్ (38) గత కొంతకాలం నుండి ఎటువంటి పని లేకుండా మద్యానికి బానిస అవడం తో మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది చిట్యాల లక్ష్మి కి చెందిన పాడు పడ్డ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తమ్ముడు బండారి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కోసనరాజు తెలిపారు.



# సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

### - సాంఘికశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మార రమేష్, గడ్డం రాజానర్సు

పెద్దపల్లి,జనవరి 04: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర విద్యాపరిశోధన మండలి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్,జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక శనివారం పదవ తరగతి విద్యార్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రం అమర్చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివే ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల ప్రభుత్వ యాజమాన్యం లోని అన్ని రకాల పాఠశాల విద్యార్థులు, గురుకులాలు,కేజీబీవీ పాఠశాలలు,మోడల్ స్కూల్ పాఠశాలలలో చదివే విద్యార్థులందరూ ఈ పరీక్షలో పాల్గొన్నారు.

**ఆంగ్ల మద్యమం రెసిడెన్సిల్ విభాగంలో**

రామగిరి కేజీబీవీ చెందిన పి.సింధూజ కు ప్రథమ బహుమతి, అంతర్గాం టీజీఎంస్ కు చెందిన ఆర్.స్నేహిత కు ద్వితీయ బహుమతి, లింగాపూర్ టీజీఎంస్ కు చెందిన ఆర్.అర్షిత కు తృతీయ బహుమతి అందుకున్నారు.

**ఆంగ్ల మద్యమం జిల్లా పరిషత్..ప్రభుత్వ విభాగంలో**

జూలపల్లి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన జి.అనూష కు ప్రథమ బహుమతి,ఎండీ.సోహెల్ కు ద్వితీయ బహుమతి,పి.సాయి ప్రసాద్ తృతీయ బహుమతి అందుకున్నారు.

**తెలుగు మద్యమం విభాగంలో**

నిట్టూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇ.అమృత కు ప్రథమ బహుమతి,సుల్తానాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బి.రాహుల్ కు ద్వితీయ బహుమతి

**ప్రభుత్వ విభాగం ఉర్దూ మద్యమంలో**

జిల్లా పరిషత్ బాలిక ఉర్దూ పాఠశాలకు చెందిన సెహజాడిజాస్ కు ప్రథమ బహుమతి,రామగుండం జిల్లాపరిషత్ ఉర్దూ మద్యమంకు చెందిన సన కు ద్వితీయ బహుమతి,జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పాటవ పరీక్షకు మూడు క్యాటగిరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థిని,విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జనవరి-21న జరిగే ప్రతిభ పాటవ పరీక్షకు పంపిస్తామని సాంఘికశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మార రమేష్,గడ్డం రాజానర్సు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎన్ఓ షేక్,మండల ఎంఎన్ఓ ఆగయ్య,ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం తోపాటు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# కోర్టు డ్యూటీ ఆఫీసర్స్.. కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో సీపీ సమీక్షా..

### - నిందితులకు శిక్షపడటంలో కోర్టు కానిస్టేబుల్ బాధ్యత కీలకం

### - కన్వెక్షన్ రేట్ పెంచాలి - పోలీస్ కమీషనర్ శ్రీనివాస్



గోదావరిఖని, జనవరి 04: (ప్రజా కలం ప్రతినిధి)

కోర్టు డ్యూటీ ఆఫీసర్లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి శిక్షలు పడటానికి కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్.. కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమీషనరేట్ లో సిపి సమీక్షా సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. కోర్టులలో అండర్ ట్రయల్ ఖైదీలను జైలు నుంచి పోలీసు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జైల్ అథారిటీస్, కోర్టు స్టాఫ్, సంబధిత అధికారులతో సమన్వయంతో కోర్ట్ లో ప్రవేశపెట్టాలని సీపీ సూచించారు. నిందితులకు శిక్షలు పడేటట్టు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని కోరారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కోర్టులో ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని, కేసుల్ లో ఉన్నటు ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టుకు డిపాజిట్ చేయాలన్నారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలుపాలన్నారు. కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు సూచనలు పాటించాలన్నారు.

కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో (కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్)లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టులో డిస్పోజలైన కేసులను (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) తప్పకుండ అప్లోడ్ చేయాలన్నారు. కోర్టులో ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. అదనపు డిసిపి (అడ్మిన్) సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, ఎసిపి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సిసి ఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

### బంగారం షాపు యజమానులకు

# పోలీసు అవగాహన సదస్సు..

### - వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి




గోదావరిఖని, జనవరి 04 : (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నగరపాలక సంస్థ పరిధి లోని లక్ష్మీనగర్, స్వతంత్ర చౌక్ బంగారం షాపు యజమానులకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీనగర్, స్వతంత్ర చౌక్ లో పనిచేస్తున్న బంగారి పని వారితో, షాపు యజమానులతో సైబర్ నేరాల గురించి వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికి ఎలాంటి భయం అవసరంలేదన్నారు. సైబర్ నేరాల పట్ల ఇప్పటికే అనేక సదస్సులు ఏర్పాటు చేశామని సీఐ పేర్కొన్నారు. శనివారం ఉదయం సైబర్ నేరస్థుల నుంచి 25 నుంచి 30 మంది సభ్యులకు ఫేక్ ఫోన్ కాల్స్ వచ్చాయని బంగారు షాపు యజమానులు తెలిపారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

### - ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణ పక్కాగా జరగాలి
### - 100 శాతం పట్టణంలో పన్నులు వసూలు పూర్తి చేయాలి
### - మార్చి 2025 లోపు ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
### - సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సుల్తానాబాద్,జనవరి 04:(ప్రజాకలం ప్రతినిధి)సుల్తానాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి మున్సిపాలిటీ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని,రోడ్లను శుభ్రంగా ఉంచాలని,రోడ్లపై ఎక్కడ చెత్తా,చెదారం ప్లాస్టిక్ ఉండడానికి వీలులేదని కలెక్టర్ అన్నారు. పట్టణంలో ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని,రోజు రోడ్లను శుభ్రం చేయాలని,పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా జాగ్రత్తలు పాటించాలని,వారి పనితీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలో పన్నుల వసూలు అసెస్మెంట్ సమీక్షించుకొని 100 శాతం పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణ ప్రాంత పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ 97 శాతం పూర్తయిందని,పెండింగ్ సర్వే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ,డ్రైయిన్ల నిర్మాణం,జంక్షన్ అభివృద్ధి వంటి పనులు మార్చి 2025 లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించి నిర్మాణంలో ఉన్న తరగతి గదులను త్వరగా పూర్తిచేయాలని,పూర్తి చేసిన వెంటనే పిల్లలను తరగతి గదులకు తరలించాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కాట్నపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజా పాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే జరపాలని అధికారులకు సూచించారు. కాట్నపల్లి గ్రామపంచాయతీలో ఎంపీడీవోలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ ఆప్ పని తీరు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటన లో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎంపీడీవో దివ్యదర్శన్ రావు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాలను ఉంచే ఫ్రీజర్లు అందుబాటులోకి తెచ్చిన నగరపాలక సంస్థ..




గోదావరిఖని, జనవరి 04: (ప్రజా కలం ప్రతినిధి)

మృత దేహాలను ఉంచే బాడీ ఫ్రీజర్లు మరమ్మత్తు చేయించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మూడు బాడీ ఫ్రీజర్లు వున్నప్పటికీ గత కొంతకాలంగా పని చేయడం లేదు. దీంతో అవసరమైన వారు ప్రయివేట్ వ్యక్తులను/ సంస్థలను ఆశ్రయిస్తూ వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని, ఇంచార్జ్ కమిషనర్ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని మరమ్మత్తు చేయించి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు కమిషనర్ తెలిపారు. బాడీ ఫ్రీజర్లు కావాలసినవారు ఆధార్ కార్డు , రేషన్ కార్డు, చిరునామా తదితర వివరాలు సమర్పించి ఉచితంగా తీసుకువెళ్లవచ్చని తెలిపారు. ఇట్టి సేవలు పొందడానికి ఫోన్ నెం 9603 666 444, టోల్ ఫ్రీ నెంబర్ 18004257062 లను సంప్రదించాలని కోరారు.

# హేమచలుని హుండీలు లెక్కింపు పూర్తి

మంగపేట డిసెంబర్ 04(ప్రజా కలం ప్రతినిధి) ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో స్వయంబుగా వెలసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చుంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవారి హుండీల లెక్కింపు శనివారం మణుగూరు శ్రీవారి సేవ సమితి వారి ఆధ్వర్యంలో 2024 ఆగస్టు 30రోజు నుండి 2025 జనవరి 3 వరకు మొత్తం 123 రోజుల హుండీలలో భక్తులు వేసిన కానుకలు ఎనిమిది హుండీలలో లెక్కించగా 7.37.539 ఆదాయం సమ కురిందని యుఎస్ఏ డాలర్లు 33 అని ఆలయ ఈఓ శ్రవణం సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలుకులు యన్ కవిత ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిఆర్ఎ ఇఎ సంఘ సభ్యులు



పెద్దపల్లి,జనవరి 04:(ప్రజాకలం ప్రతినిధి)తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా సంఘ సభ్యులు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తో పాటు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ,జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నరేందర్ లను వారి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 3 నెలలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

పాఠశాలను అనువైన ప్రాంతానికి తరలించి కూల్చివేతలు చేపట్టాలి

సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

సుల్తానాబాద్,జనవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను 3 నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి,శివాలయం మెయిన్ రోడ్డు,పోలీస్ స్టేషన్ నుంచి జెండా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో టి.యూ.ఎఫ్.,ఐ.డి.సి,డి.ఎం.ఎఫ్.టి,ఎస్.డి.ఎఫ్ కింద మంజూరై చేపట్టిన రోడ్డు విస్తరణ,డ్రైయిన్ పనులు 3 నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలిపోయే స్థితికి వచ్చినందున,నూతన భవనం మంజూరైందని,ప్రస్తుత విద్యార్థులను అనువైన మరో భవనానికి తరలించి పాత భవన తొలగింపు పనులు ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్,సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎంపీడీవో దివ్యదర్శన్ రావు,ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే ధ్యేయంగా సిపిఐ శ్రేణులు పోటీ చేయాలి



మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి జనవరి 04(ప్రజా కలం)సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పిలుపు భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా విస్తృత కార్యకర్తల సమావేశం శనివారం రోజున సి ప్రభాకర్ భవన్ కోరుట్లలో జరిగింది ఈ సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరుపేద ప్రజల పక్షాన వారి హక్కుల కోసం సంక్షేమ కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అర్హులైన పేదవారికి ఎలాంటి అంశం లేకుండా ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న వారికి ఆసరా పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా వ్యవసాయ కార్మికులకు ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని లేకుంటే సిపిఐ పక్షాన పోరాటాలు చేస్తామన్నారు అలాగే ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన కూలిరేట్ల జీవోను వెంటనే అమలు చేయాలని లేకుంటే నిరవధిక సమ్మెను ఫోటో సాగిస్తామన్నారు ప్రజల వెంట ఉండే పార్టీ నేతలను స్థానిక సంస్థలలో ప్రజలు గెలిపించాలని కోరారు ఈ నెలలో పార్టీ సభ్యత్వం పెంచాలని పాత సభ్యత్వం పునరుద్ధించాలని మండల కమిటీలు పట్టణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని వచ్చే నెల 5న సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నేతలు వెన్న సురేష్ చెన్న విశ్వనాథం,ఏర్దండి భూమయ్య,ఎండి మౌలానా, ముక్కురం,ఉస్మాన్, ఆక్రమ్ పాషా,సమీర్,కొక్కుల శాంత, సుతారి రాములు,అన్నం రాధా,వెన్న మహేష్, కిరణ్, చిన్నవేణిదశరథం, మునుగురి హనుమంతు,భూమారెడ్డి, సాంబార్ మహేష్, సాంబార్ సంతోష,రామిల్ల రాంబాబు, మాదరిగణేష్,దాసరి మహనోహర్,చిట్యాల లక్ష్మణ్, ముదిగొండ శిరీష, తదితరులు పాల్గొన్నారు.బి

## రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

పెద్దపల్లి,జనవరి04:(ప్రజాకలం ప్రతినిధి)

పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామ ప్రధాన రహదారి మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతుపల్లి



గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ ద్విచక్ర వాహనం పై నుండి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామ శివారులోని తన పోలం వద్ద నాటు పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో రాజశేఖర్ ప్రమాదానికి గురైనట్టు తెలిపారు.అది గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా,కుడి కాలు విరిగి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.ఘటనపై మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి..

- గోదావరిఖని జనరల్ ఆసుపత్రి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




గోదావరిఖని, జనవరి–04: (ప్రజా కలం ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్‌హా కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్‌హా కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రిహా నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జనరేటర్, పేయింగ్ రూమ్స్, ఏ.ఆర్.టి సెంటర్, ప్రసూతి ఇంటెన్సివ్ కేర్ యూని ట్ మంజూరు చేసామని, వీటిని నిర్మాణాలు పూర్తవుతున్న దృష్ట్యా ఈ సేవలు ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవల వివరాలను తెలుసుకున్న కలెక్టర్ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు జరగాలని, రోగులకు అవసరమైన సర్జరీలు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం లోని సింగరేణి మెడికల్ కాలేజ్ నిర్వహణకు సంబంధించి సమీక్షించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, డిసిహెచ్ఓ ఎస్. శ్రీధర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, సింగరేణి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు ఎంపిక అయిన వారిని అభినదించిన జిల్లా ఎస్పీ



జగిత్యాల క్రైమ్, జనవరి 04 (ప్రజాకలం ప్రతినిధి) : పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ ని పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు. 1.హెడ్ కానిస్టేబుల్ రాములు ( సేవ పథకం) 2.హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్ రాజు ( సేవ పథకం)
3.హెడ్ కానిస్టేబుల్ మొయినుద్దీన్ (సేవ పథకం)
4.హెడ్ కానిస్టేబుల్ నసీముద్దీన్ (సేవ పథకం)
5.హెడ్ కానిస్టేబుల్ –శంకరయ్య (సేవ పథకం)
6.హెడ్ కానిస్టేబుల్ – సయ్యద్ తకీయుద్దన్ (సేవ పథకం)
7.హెడ్ కానిస్టేబుల్ పోచయ్య–(సేవ పథకం) 8. హెడ్ కానిస్టేబుల్ మోహన్ లాల్–(సేవ పథకం), ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రి సేవలను అవసరమైన రోగులు వినియోగించుకోవాలి

జిల్లా ఆసుపత్రి వైద్య విభాగానికి ప్రత్యేక అభినందనలు

జిల్లా ఆస్పత్రిలో గణనీయంగా పెరిగిన సేవలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

డిసెంబర్ నెలలో 55 ఆర్థో,33 జనరల్,113 కంటి శస్త్ర చికిత్స సర్జరీలు

డిసెంబర్ నెలలో మాతా శిశు ఆసుపత్రిలో 192 ప్రసవాలు

పెరిగిన పిల్లల ఔట్ పేషెంట్ మరియు ఇన్ పేషంట్ వైద్య సేవలు

డిసెంబర్ నెల వైద్య ఆరోగ్యశాఖ పనితీరు వివరాలను వెల్లడించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి 04:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని,వీటిని జిల్లాల్లోని అవసరమైన రోగులు వినియోగించుకోవాలనిహాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సామాజిక ఆసుపత్రి నుంచి జిల్లా ఆసుపత్రికి మారిన నేపద్యంలో వివిధ రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వచ్చారని,మౌలిక వసతులు శక్త చికిత్సకు అవసరమైన పరికరాలు అందుబాటులో తెచ్చామని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగం లో 7 వేల 695 ఔట్ పేషెంట్ లు,838 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు.మన జిల్లా ఆసుపత్రిలో డిసెంబర్ నెలలో 113 మందికి కంటి,55 ఆర్థోపెడిక్,33 జనరల్ శస్త్ర చికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.ఆస్పత్రిలో ప్రారంభించిన డెంటల్ సేవల ద్వారా 193 మంది లబ్ది పొందారని తెలిపారు.జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో పిల్లల విభాగం లో 2 వేల 669 మంది ఔట్ పేషెంట్లు,291 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని,డిసెంబర్ నెలలో మొత్తం 192 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం, కంటి శస్త్ర చికిత్స విభాగం,గైనకాలజిస్టులు,జనరల్ సర్జన్,ఈ.ఎన్.టి,డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు,అత్యాధునికమైన పరికరాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని,ఈ సంపూర్ణమైన వైద్య సేవలు అందించినందుకు గాను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా శ్రీధర్,వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందిస్తు,ఈ వైద్య సేవలను పూర్తిగా ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కిరాణా దుకాణంలో చోరీ

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 04 (ప్రజా కలం) పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో శుక్రవారం రాత్రి రెండు కిరాణా దుకాణాల్లో చోరీ జరిగింది. కిరాణా వ్యాపారులు యధావిధిగా రాత్రి తమ దుకాణాలకు తాళాలు వేసుకొని ఇంటికి వెళ్లగా, మరుసటి రోజు దుకాణాలను తెరిచేందుకు రాగా చోరీ జరిగిందని గమనించి స్థానిక బాధితులు చాడ శ్రీనివాస్, ఉమా మహేశ్వర్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్

మంగపేట డిసెంబర్ 04(ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అదేశానుసారం ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమావేశాన్ని మండల కెంద్రములో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు కార్యక్రామాన్ని ఉద్దేశించి నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రతి ఒక్కరికి అండగ నిలవడం చాలా సంతోషకారమని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీస్కొస్తున్న ప్రతి



ఒక్క పతకానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు మంత్రి సీతక్క నేతృత్వంలో అటు రాష్ట్రములో ఇటు ములుగు జిల్లాలో అభివృద్ధి కి నిలువెత్తు నిదర్శనముగా కనపడుతుంది అని అన్నారు అన్ని వర్గాల ప్రజల కళ్ళలో సంతోషం చూస్తున్నామని కొనియాడారు రానున్న స్థానిక ఎన్నికల్లో యువత ముందు ఉండి మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ చాత్తా చాటాలని ఆయన అన్నారు మన కాంగ్రెస్ ప్రబుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు గుండెల్లో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ని అందరిస్తారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలను అభివృద్ధి ని గడప గడపకి చేర్చడములో యువత గా మనమంతా కీలక పాత్ర పోసించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు భాను చందర్ సోషల్ మీడియ కో–ఆర్డినెటర్ మనివర్మ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్,ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందం బాడీశ ఆదినారాయణ కస్ప ముకుందం నాగార్జున ఎడ్ల నరేష్ మూగల ఎల్పి కిరణ్ గద్దల సాయి,మద్దెల ప్రవీన్,సాంబ మధు సతీష్ మల్యాల నరేష్ మురళి నాగేంద్రబాబు వెంకటేష్ అరవింద్ చంటితదితరులు పాల్గొన్నారు

## చిత్తు బొత్తూ ఆడుతున్న వారిని పట్టుకున్న ఎస్. ఐ

గొల్లపెల్లి జనవరి 04 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని అబ్బాపూర్ గ్రామ శివారులో చిత్తు బొత్తు ఆడుతున్నా 7 గురు వ్యక్తులను పట్టుకున్నా పోలీసులు వారి వద్ద నుండి 70100 నగదు స్వాధీనం చేసుకోగా మరి కొందరు పారిపోయారు కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై చీర్ర సతీష్ తెలిపారు వీరినీ పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యహరించిన సిబ్బంది ప్రకాష్, కానిస్టేబుల్స్ వేణు, వినోద్,తిరుపతి, రమేష్, కమలాకర్, అఫ్రోజ్ రెక్కి నిర్వహించి పట్టుకున్నట్టు తెలిపారు

## టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన



ఖమ్మం జనవరి 04(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శనివారం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని..అభయామిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# నందిగామ మండల కేంద్రంలో గల పలు గ్రామాలను సందర్శించిన మంత్రి శీతక్క

## - ఘన స్వాగతం పలికిన మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి

(నందిగామ జనవరి 04 ప్రజాకలం ప్రతినిధి)

నందిగామ మండల పరిధిలోని వివిధ గ్రామ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సీతక్క గారిని స్వాధరంగా స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు ఈ క్రమంలో పలు గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న పనులకు గాను శంకుస్థాపన నిమిత్తం రాష్ట్ర మంత్రివర్యులు శంకుస్థాపనకు రావడం చాలా సంతోషమనీ ఆయన పేర్కొన్నారు.







## సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



ఖమ్మం జనవరి 04( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని శనివారం కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు మద్దతు తెలుపుతూ మాట్లాడారు . వారి న్యాయబద్ధమైన కోరికలు సమాన పనికి సమాన వేతనం ,లేదా పే స్కేల్ అయినా చేయాలి లేదా క్రమబద్ధీకరణ చేయడం , ఆరోగ్య బీమా , ఉద్యోగ భద్రత వంటివి కల్పించమంటున్నారు గానీ ,గొంతెమ్మ కోరికలు ఏమి కోరట్లేదని అన్నారు . 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పిసీసీ ప్రెసిడెంట్ గా ఉండి మా గవర్నమెంట్ అధికారంలోకి వస్తే టీ తాగే లోపల సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నది మీరే కదా, మీరు ఇచ్చిన హామీలను మీరే నెరవేర్చకపోతే ఎలా ,వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ట్రైబల్ వెల్ఫేర్ వారు 20 రోజులు సమ్మె చేస్తే సీతక్క వాళ్లకి క్రమబద్ధీకరణ చేపించారు. . ఆశా వర్కర్లు సమ్మె చేస్తే వారి జీతాలు పెంచారు . సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చుమని అంటుంటే, ఎందుకు నెరవేర్చట్లేదు, వీళ్లేం పాపం చేశారు అని ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు .

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన భరత్ విద్యార్థి

మధిర జనవరి 4 (ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన భరత్ టెక్నో స్కూల్ విద్యార్థి శీలం రాజశేఖర్ రెడ్డి సన్నాఫ్ గిరెడ్డి శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ సోషల్ ఫారం వారు నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకట రెడ్డి దంపతులు ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి సోషల్ టీచర్ భవాని, నాగరాజు,అజీమ్,పాషా,ప్రసాద్,గోపాల కృష్ణ,శశికళ తదితరులు పాల్గొన్నారు.




# మెనూ చార్జీలు పెంచకుండా పోషకాహారం ఎలా?: నిమ్మాటూరి రామకృష్ణ

పాలేరు జనవరి 04 (ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని శనివారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శనివారం ఏఐటియుసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కూసుమంచి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికులు పిల్లలకు అన్నం వండి వడ్డించడమే కాక వారు కిరాణా షాపుల వద్ద అప్పులు తీసుకువచ్చి వడ్డించడం జరుగుతుందని కానీ బిల్లులు మాత్రం అరకొరగా వస్తున్నాయని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కోడిగుడ్ల బిల్లులను 9, 10తరగతుల బిల్లులను అల్పాహార బిల్లులను రాగి జావా తయారు చేసినందుకు గ్యాస్ బిల్లలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల రావాల్సిన బకాయిలను




తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా పోషక ఆహారం ఎలా పెట్టాలని, మెనూ ఛార్జీలను ప్రతి విద్యార్థికి 30 రూపాయలకు పెంచాలని కోడిగుడ్లను ప్రభుత్వమే ఇవ్వాలని, వంటగ్యాస్, వంట పాత్రలు ప్రభుత్వమే ప్రభుత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ తదితర సమస్యలను పరిష్కరించాలని, సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణకుమారి, నందిని, లక్ష్మి, సునీత, శాంతమ్మ, నిర్మల, సుగుణ, పార్వతి, మల్లమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సరంలో ఆరోగ్య లక్ష్యాలు సాధించాలి

## - డాక్టర్ కళావతి బాయి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

మధిర జనవరి 4( ప్రజా కలం న్యూస్)

మధిరలో జిల్లా ల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యాలయం లో తెలంగాణ ప్రజా మరియు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టీయూసీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుదర్శన్ ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని శ్రీ కళావతి భాయ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేస్తూ, సిబ్బంది అందరు ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు చేరావేయడం లో మరింత కృషి చేయడం ద్వారా ఆరోగ్య లక్ష్యాలు సాధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తేవాలని కోరారు.

వైదులు, పారా మెడికల్ సిబ్బంది అందరు కుడా పరస్పర సహకారం తో ముందుకు వెళుతూ అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ , ఎన్ యు హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందు శ్రీ, యూనియన్ జిల్లా సెక్రెటరీ ఎన్ సందీప్, సభ్యులు కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ మేజర్ కాలువలో ట్రాక్టర్ బోల్తా పడటంతో రైతు మృతి

అనంతగిరి మండలం డిసెంబర్ 4(ప్రజా కలం) సాగర్ మేజర్ కాలువలో ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన అమీనాబాద్ గ్రామ శివారులో చోటు చేసుకుంది అనంతగిరి మండల యస్ ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి గ్రామానికి చెందిన బండి వెంకటనారాయణ (వయస్సు 35) అనే రైతు పొలం పనుల నిమిత్తం పొలం దగ్గరికి సాగర్ మేజర్ కాలువ కట్టపై వెళ్తుండగా మృతుడు నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లి అతనిపై పడి శరీరం బలమైన గాయాలు కావడం వలన అతను అక్కడికక్కడే మృతి చెందాడు మృతిని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అన్నారు



## ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
# కళ్యాణికి కృతజ్ఞతలు



మధిర జనవరి 4 (ప్రజా కలం న్యూస్) మధిర 108 లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న వి కళ్యాణికి కృతజ్ఞతలను తెలియజేస్తున్న ప్రజలు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన కళ్యాణి 27 పురిటి నొప్పులతో 108 ద్వారా డిసెంబర్ 31వ తేదీ మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యేందుకు రాగా అక్కడ ఉన్న డాక్టర్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లాలని సూచించారు. ఈ మేరకు పైలెట్ రవీందర్ బాబు 108 సహాయంతో ఖమ్మం తరలిస్తున్న సమయంలో మార్గం మధ్యలో సుమారుగా రాత్రి11 గంటల సమయంలో పురిటినొప్పుల అధికంగా అవడంతో ఎంతో కష్టపడి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కళ్యాణి నార్మల్ డెలివరీ చేసే చేశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది కళ్యాణి ,తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కళ్యాణి కి కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలను తెలియజేశారు.

## అనంతగిరి అయ్యప్ప స్వామి దేవాలయంలో చోరీ



అనంతగిరి మండలం డిసెంబర్ 4 ( ప్రజా కలం )

అనంతగిరి గ్రామంలో ఉన్నటువంటి కొండపై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు అనంతగిరి ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దేవాలయంలో గల హుండీని మరియు ఆఫీస్ తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్నటువంటి దాదాపు వేల రూపాయలను దొంగలించినట్టు తెలిపారు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు మరియు ట్రస్టు సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేపట్టామని తెలిపారు

## అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ క్యాలెండర్
## ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్




ప్రజాకలం ప్రతినిధి పాల్వంచ జనవరి 04: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణంలో గల అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నా చేతులు మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసినందుకు అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల చైర్మన్ తాళ్లూరి హరిబాబు కు ప్రత్యేక ధన్యవాదములు అనీ కొనియాడారు.. ఈ కార్యక్రమం లో చైర్మన్ హరిబాబు,చిరుత మహేష్,చింతల లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్.

ఖమ్మం జనవరి 04 (ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శనివారం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి నీ ఖమ్మం లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా మంత్రి కి పూల బొకే మరియు శాలువా తో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఖమ్మం జిల్లా నాయకులు కొప్పుల.చంద్రశేఖర్,మధ్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి.రవి,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బ్యానోత్.కిరణ్,రూరల్ మండల యువజన అధ్యక్షులు రమణ,మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి
### - ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాల డిమాండ్



గజ్వేల్:04 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చెసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం లకిడికపూల్ లోని శాంతి చక్ర ఆడిటోరియంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిహెచ్ఎం రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి చైతన్య డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాలు అన్ని ముక్తకంఠంగా ఈ దాడిని యావత్ తెలంగాణ ఉపాధ్యాయ సమాజం పై జరిగిన దాడిగా అభి వర్ణించారు.

భవిష్యత్తులో ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా ఉండాలంటే వెంటనే ప్రభుత్వం స్పందించి దుండగులను శిక్షించాలని లేనిపక్షంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులంతా ఆందోళనలకు దిగుతారని తెలియజేశారు. వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగిన నిబంధనలు ఈ అయ్యప్ప మాలల విషయంలో కొన్ని నియమ నిబంధనలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దళితుడైన ప్రధానోపాధ్యాయులు రాములు పై పథకం ప్రకారం విహెచ్పి, భజరంగదళ్ దుండగుల దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. మతోన్మాదుల దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెంట అంజయ్య, దానయ్య, బిటిఎ ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగ రాజు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు వెంకట్రాంరెడ్డి, మురళి కృష్ణ, మొహిద్దీన్,టిఎస్ టి యు అబ్దుల్లా, ఎస్.ఎల్ టిఎ నాయకులు గౌరీశంకర్, రాజకుమార్, యుటిఎ నాయకులు ఎండీ.షాఖిల్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, పిఅర్టియు నాయకులు మహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల అక్షర ప్రధాత డా.లూయిస్ బ్రెయిలీ
### - కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే




వరంగల్ : అంధుల అక్షర ప్రధాత డా.లూయిస్ బ్రెయిలీ అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. శనివారం డా.లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతిని (జనవరి 4)పురస్కరించుకొని బల్దియా పరిధిలోని 23 వ డివిజన్ కొత్త వాడ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డా. అనిత రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అంధ విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దడానికి పాఠశాల చేస్తున్న కృషి అభినందనీయమని సకలాంగులకు తీసిపోని విధంగా వైకల్యం అడ్డు రాదని ఈ పాఠశాల విద్యార్థులు రుజువు చేస్తున్నారని పాఠశాల యాజమాన్యం వీరిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. తనతో పాటు ఐఏఎస్ సాధించిన అంధ అధికారి సంకల్పం గురించి కమిషనర్ తెలియజేస్తూ సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే అందుకు వైకల్యం అవరోధం కాదని పాఠశాలకు కావలసిన కనీస వసతుల కల్పన కు కార్పొరేషన్ సహకారం అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛ ఆటోలో ఇక్కడ నిలుపకుండ చూస్తామని దోమలను అరికట్టడానికి రెగ్యులర్ గా ఫాగింగ్ చేసేలా అధికారులను ఆదేశించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి , నలిమెల కళ్యాణి, కీర్తన, మణిశంకర్ ,టీవీ అశోక్ కుమార్, కైలాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## యంసిపిఐ(యు) పార్టీలో వర్కర్సు పార్టీ విలీనం

హైదరాబాద్ ఓంకార్ భవన్ యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం లో వర్కర్సు పార్టీని రద్దు చేసుకొని యంసిపిఐ(యు) విలీనం చేస్తున్నట్లు వర్కర్సు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ , కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్ పాల్గొన్నారు.

మొదట వర్కర్సు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రాయబండి పాండురంగాచారికి పార్టీ కండువా ను అశోక్ , ఓంకార్ కప్పి యంసిపిఐ(యు) లోకి ఆహ్వానించారు. అనంతరం వర్కర్సు పార్టీ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు వడ్ల అరుణ, వర్కర్సు పార్టీ ఇబ్రాహీం పట్నం నియోజకవర్గం ఇంచార్జి ఉనుకుంట్ల మురళి కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాండురంగచారి మాట్లాడుతూ యంసిపిఐ(యు) పార్టీ సామాజిక న్యాయం ఎజెండా కు కట్టుబడి, బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా మార్క్సిజం - అంబేద్కర్ ఆలోచన విధానం తో ఏ పాలకవర్గ బూర్జువా భూస్వామ్య పార్టీలతో ఎన్నికలల్లో కానీ, ఇతర సందర్భంగా కానీ కలవకుండా నీతినిజాయితిగా నిబద్ధతకు పార్టీ కార్యక్రమం ను అమలు చేస్తున్న విధానం, దేశంలో, రాష్ట్రంలో కమ్యూనిస్టు ల ఐక్యత కోసం చేస్తున్న కృషి కి ఆకర్షితులై మా యొక్క పార్టీ అయిన వర్కర్సు పార్టీని యంసిపిఐ(యు) లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు.

యంసిపిఐ (యు) లో చేరిన వారికి కామ్రేడ్ అశోక్ ఓంకార్ సాదరంగా ఆహ్వానించి యంసిపిఐ(యు) దేశం లో, రాష్ట్రంలో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తుల ఐక్యత కోసం నిరంతరం చేస్తున్న కృషి కి ఆకర్షితులై పార్టీ లో వర్కర్సు పార్టీని విలీనం చేయడం యంసిపిఐ(యు) చేస్తున్న కృషి కి ఒక తోడ్పాటు అందిస్తుంది అని చేరిన వారు పార్టీ నిబంధనలకు కట్టుబడి పని చేయాలని కోరారు.

## సీఎంఆర్ ఆఫ్ చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి



పాలేరు జనవరి 04 (ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం పరిధిలోని శనివారం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఐతగాని సావిత్రికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి .. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి చెక్కును అందించడం జరిగినది , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్, ఐతగాని నర్సింహారావు, అంబాల శరత్ గౌడ్, మండల నాయకులు మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు, బానోతు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మంకెన వాసు, చిలకబత్తిని రామారావు, జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, భారీ శ్రీనివాస్, కొండా మహిపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాను అమ్మిన, వినియోగించిన కఠిన చర్యలు
### పర్యావరణానికి ముప్పు, పక్షుల కాళ్లకు, మెడలకు తట్టుకొని చనిపోయే అవకాశం
### సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 04.



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని ఆమె సూచించారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు
### -కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ : జిల్లాలో ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల సమర్థ నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పిస్తూ, మనిషిలో సత్ప్రవర్తన, భయం రెండు అంశాల ద్వారా రహదారి భద్రత చర్యలు అమలు చేస్తామని కలెక్టర్ వివరించారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్





శంషాబాద్, జనవరి 04, (ప్రజా కలం)

శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన చెంద్రన్ గుట్ట కుమార్ చెన్నయ్య 17,000 రూపాయలు, చంద్రన్ గుట్ట దామోదర్ తండ్రి ఆగమయ్య 19,000 రూపాయలు శనివారం నాడు సిఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కలను అందజేశారు. లబ్ధిదారులు చంద్రన్ గుట్ట కుమార్, చెంద్రన్ గుట్ట దామోదర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేయడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంకటేష్ గౌడ్, దండు ఇస్త్రారీ,కే. జీవన్ గౌడ్, మోహన్నాయక్, అనేగౌని శ్రీధర్ గౌడ్, కుమార్ యాదవ్,డి బిక్షపతి,రాజశేఖర్ రెడ్డి,నజీర్,మహేష్,సమీర్, మీడియా సెల్ అదేక్షడు నీళ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అన్ని రాజకీయ పదవులు భర్తీ చేస్తాం

- టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కు
- కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన
- పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు



మహేశ్వరం, జనవరి 04, (ప్రజా కలం)

వచ్చే స్థానిక సంస్థల (పంచాయతీ) ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తామని టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నివాసంలో లక్ష్మారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలు పార్టీ పదవులు, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, గెలిచే అంశాలపై చర్చించారు.
మహేశ్వరం నియోజకవర్గంలో బూత్ స్థాయిలో కమిటీలు, ఇన్చార్జులు, గ్రామ పార్టీ పెద్దల సమన్వయం, పార్టీలో చేరికలు, కొత్త – పాత వారి మధ్య సమన్వయ కమిటీలను వేసినట్లు పీసీసీ అధ్యక్షుడి దృష్టికి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తీసుకెళ్లారు. పార్టీ సహా అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేసి నాయకత్వాన్ని పల్లె, డివిజన్, మండల, జిల్లా స్థాయిలో బలోపేతం చేయాలని కే ఎల్ ఆర్ కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వారియర్స్ ను వినియోగించుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సహా కే ఎల్ ఆర్ అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

## బిటిఆర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు




మహేశ్వరం, జనవరి 04, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం శ్రీశైలం హైవే బి టి ఆర్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు పోలీసులు తెలిపిన పూర్తి వివరాలు ప్రకారం నూకల్ శ్రీకాంత్ తండ్రి చంద్రశేఖర్, అతని స్నేహితులు శ్రీధర్ తండ్రి రఘునాథ, వంశీ కృష్ణ తండ్రి జానకి రామ్, నగేష్ తండ్రి ప్రసాద్ రావు అందరూ కలిసి ఫిర్యాదులలో హైదరాబాద్ నుండి అమ్రాబాద్ ఫారెస్ట్ రిజర్వ్ వారి కార్ లో వెళ్లి తిరిగి 4న హైదరాబాద్‌కు వస్తుండగా మధ్యాహ్నం శ్రీశైలం హైవేపై బిటిఆర్ ప్రాజెక్ట్ గేట్-2 వద్దకు చేరుకున్నప్పుడు ఒక లారీ డ్రైవర్ నెం: కేఏ 56-1621 తన వాహనాన్ని రాంగ్ రూట్‌లో అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి, ఫిర్యాదుదారుడి కారుకు ముందు ఉన్న ఆటోను కుడి వైపు నుండి ఢీ కొట్టినాడు, వెంటనే ఫిర్యాదుదారుడు లారీ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించి తన వాహనాన్ని ఎడవ-ంవైపుకు తిప్పినాడు, తరువాత ఆ లారీ ఫిర్యాదుదారుడి కార్ ని డి కొట్టగా పైన నలుగురు రక్త గాయాలు ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహేశ్వరం పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితక్కకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

కడ్తాల్, జనవరి 04, (ప్రజా కలం)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పలువురు సర్పంచులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మరియు పలువురు సర్పంచులు ఎమ్మెల్సీని హైదరాబాదులోని వారి నివాసంలో శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాజా మాజీ సర్పంచుల సమస్యలపై చర్చించారు. గ్రామపంచాయతీలలో బిల్లులు అందక సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీకి వివరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు సత్యనారాయణ, రాజిరెడ్డి, శారద,రమేష్ యాదవ్, యాదిరెడ్డి,శ్రీను నాయక్, పెద్దపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, జనవరి 04, (ప్రజా కలం)

పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్ క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులకు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్ లోని పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్, క్రీడా ప్రాంగణ అభివృద్ధి కొరకు ఒక కోటి 80 లక్షల రూపాయలు నిధులతో శ్రీకారం చుట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పనులు నెలరోజులు లోపట పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంతంగి మాధవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం

- సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్
- బిఆర్ఎస్ మాజీ శాసనమండలి స్వామి గౌడ్



మహేశ్వరం, జనవరి 04, (ప్రజా కలం)

గండిపేట మండలం బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ మాట్లాడడం జరిగింది. బిఆర్ఎస్ మాజీ శాసనమండలి స్వామి గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు నాగరాజు, రాము యాదవ్ కార్పొరేటర్స్ రవీందర్ రెడ్డి నాగుల నరేందర్ టిఆర్ఎస్ నాయకులు ధర్నాకు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రోజు కలెక్టర్ ఆఫీస్ ధర్నా నిర్వహిస్తామని అని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల్లో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే డైలీ వైస్ తదితర పద్ధతుల్లో పనిచేస-్తున్నారు. సిబ్బంది పర్మనెంట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడం లేదు పనిచేస్తున్న సమ-యంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణిస్తున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంఐఆర్ ఫిక్స్ ప్లే కార్మికులను పర్మినెంట్ చేయాలి రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 గాని నిర్వహించాలి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలి కార్మికులు మరణిస్తే దహన మట్టి ఖర్చుల నిమిత్తం 50,000 తక్షణమే సహజంగా కుటుంబానికి అందజేయాలి కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి కార్మికులకు అందించే రైన్ కోట్లు స్వెటర్లు సభ్యులను కొబ్బరినూనె ఇతర సామాగ్రిని పూర్తిసా-యిలో అందజేయాలి పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో చేయడం లేదు జమ చేయని మున్సిపల్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి ఉప అధ్యక్షులు సురేష్, నవీన్,కోశాధికారి నరేందర్, సిహెచ్ వెంకటేష్, జగన్ మోహన్ రావు, మల్లేష్, సుభాష్, రామాంజనేయులు, శ్రీధర్, ట్రోఫిక్ కృష్ణ,సిహెచ్ రాము, లక్ష్మీనారాయణ, నరసింహ మున్సిపాలిటీ జనార్ధన్ రెడ్డి.మహిపాల్, హైమద్ శ్రీధర్, వంశీ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏబీవీపీ కడ్తాల్ నగర నూతన కార్యవర్గం ఎన్నిక కడ్తాల్ నగర కార్యదర్శిగా నేనావత్ పవన్





కడ్తాల్, జనవరి 04, (ప్రజా కలం)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ విచ్చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతంతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించింది. పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ తరగతి గది నుంచి దేశ సమస్యల పైన నిరంతరం పోరాటం ఏబీవీపీ చేస్తుందని,ప్రతి నిత్యం విద్యారంగా సమస్యల పై పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏబీవీపీ అని అన్నారు. కడ్తాల్ నగర నూతన కార్యవర్గం నగర కార్యదర్శిగా నేనావత్ పవన్,ఉపాధ్యక్షులుగా ఉమేష్ ,నగర సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్ ,స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ గా అఖిల్ ,క్రీడా కన్వీనర్ గా గణేష్ ,విద్యార్థి సేవ కన్వీనర్ గా దశరథం,కార్యవర్గ సభ్యులుగా నరేందర్ ,సందీప్,పవన్ ,దిలీప్ ఎన్నికయ్యారు.

## మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన తలకొండపల్లి మండల జెడ్పిహెచ్ఎస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల లలితమ్మ ,ఎం ఈ ఓ చాప్లా నాయక్





తలకొండపల్లి, జనవరి 04, (ప్రజా కలం)

తలకొండపల్లి మండలకేంద్రం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మ, ఎంఈఓ చాప్లనాయక్ అధ్యక్షతన జరిగిన మహిళాఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల కృషిని గుర్తించి,గౌరస్తూ తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయంతీసుకొని జనవరి 3 చదువులతల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయదినోత్సవంగా ప్రకటించడం చాలాసంతోషకరమైన విషయం నికొనియాడారు. ఈసృష్టికి మూలం ఒక మహిళనే కాబట్టి నేటిసమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళ ఉపాధ్యాయుల పాత్ర ఎంతోకీలకం ఒక ఇంటిని కానీ ఒక కుటుంబాన్ని కానీ దేశాన్ని కాని తీర్చిదిద్దే సత్తా ఒక మహిళ లోకానికి మాత్రమే ఉంది కాబట్టి మహిళలను చదవనిద్దం ఎదగనిద్దాం అనే నినాదంతో ప్రతిఒక్కవిద్యార్థి విద్యార్థినులు ఉపాధ్యాయులు చెప్పే మాటలు వింటూ మంచిగా చదువుకొని మీ ఉపాధ్యాయులవలె జీవితంలో మంచిగా స్థిరపడాలని తెలియజేస్తూ ఝాన్సీ మహిళ ఉపాధ్యాయబృందాని సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## -యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ డిమాండ్




గజ్వేల్:04 జనవరి
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఉన్న జిఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో మెస్ బిల్లులు కట్టలేక హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు, గతంలో రెసిడెన్షియల్ హాస్టల్ గా ఉండేది, దానిని స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ గా మార్చి విద్యార్థులే హాస్టల్ నడుపుకోవాలి ప్రతినెల బిల్లు కట్టుకోవాలి అని ప్రైవేటు హాస్టల్ మాదిరి గా జిఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ మారింది, దీని కారణంగా పేద మధ్యతరగతి విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్న హాస్టల్లో ఈ విధంగా మెస్ బిల్లులు కట్టుకోవడం అనేది తీవ్ర ఇబ్బందికి గురి చేస్తుందన్నారు, విద్యార్థులు మేము మిస్ బిల్లులు కట్టలేక పోతున్నాం అని విన్నవించుకుంటే, బిల్లు కట్టకపోతే హాస్టల్ కొనసాగదు దాని కారణంగా హాస్టల్ మూసి వేయాల్సి వస్తుందని ప్రభుత్వం హాస్టల్ ఇన్చార్జిలపై ఒత్తిడి తేవడంతో గత్యంతరం లేక హాస్టల్ ఇన్చార్జులు విద్యార్థులపై ఒత్తిడి తేవడం కొంతమంది విద్యార్థులు కళాశాలకు రావడం లేదు, కొంతమంది కట్టలేని స్థితిలో ఉన్నారు

దీని కారణంగా నిత్యవసర సరుకు నెలలు తరబడి బిల్లులు కట్టలేక హాస్టల్ ఇన్చార్జిలకు హాస్టల్ కొనసాగించడం కష్టంగా మారిందన్నారు, జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువు కునే విద్యార్థులు అందరూ నాన్ లోకల్ వారు కావడంతో హాస్టల్ తప్పనిసరిగా ఉండాల్సి వస్తుంది, విద్యార్థులు అప్లికేషన్ చేసుకునేటప్పుడు జిఎంఆర్ పాలిటెక్నిక్ అని చూసే రెసిడెన్షియల్ హాస్టల్ ఉంటుందనే నమ్మకం తో విద్యార్థులు వస్తే వారికి మెస్ బిల్లులు కట్టాలి అని చెప్పడంతో చాలామంది కట్టలేని స్థితిలో ఉండడం జరుగుతుంది, దీని కారణంగా హాస్టల్ ముసివేయాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేసి మరియు ఈ హాస్టల్ని మళ్లీ రెసిడెన్షియల్ చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ హాస్టల్ నుండి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ గా మార్చింది, ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వం స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ నీ రెసిడెన్షియల్ హాస్టల్ గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు, లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ప్రవీణ్, రంజిత్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి ఎస్ టి టి లో ద్వితీయ బహుమతి పొందిన మోడల్ స్కూల్ విద్యార్థిని పావని....

ఎల్లారెడ్డి జనవరి 04 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను శనివారం ఆర్. కే డిగ్రీ కళాశాలలో నిర్వహించారు.
ఇందులో ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని పావని ద్వితీయ బహుమతి సాధించింది. అంతకు ముందు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ప్రశ్నాపత్రం ఆవిష్కరించగా, సెక్టోరియల్ ఆఫీసర్ వేణు, ఆర్. కే కళాశాల ప్రతినిధులు జైపాల్ రెడ్డి, నవీన్, దత్తు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో పావని ద్వితీయ బహుమతితో పాటు ప్రశంస పత్రాన్ని కూడా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు ప్రసూన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్, కోశాధికారి రాజ శేఖర్ రావు, కార్యదర్శి దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటల సాగుకోసం పోచారం నీటి విడుదల

నాగిరెడ్డిపేట్ జనవరి4 ప్రజాకలం

పోచారం ప్రాజెక్టు కింద యాసంగి పంటల సాగు కోసం శనివారం పోచారం ప్రాజెక్టు నుండి అధికారులు నీటిని విడుదల చేశారు.ముందుగా డిస్ట్రిబ్యూటర్ వద్ద ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్,నీటిపారుదల ఎస్సీ విద్యావతి ఏ ఎంసీ చైర్మన్ రజిత, పూజలు చేసి మంగళ హారతులు సమర్పించారు. అనంతరం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ ప్రాజెక్టు కింద కేవలం ఏ జోన్ పరిధి వరకే నీటి విడుదల కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నీటి విడుదల 15 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని మరో 15 రోజుల పాటు నీటి విడుదల నిలిపి వేస్తామని తెలిపారు. విడతల వారీగా నీటి విడుదల చేస్తామని నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయవద్దని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఈఈ మల్లేశం,డీఈఈ వెంకటేశ్వర్లు,మండల ప్రత్యేక అధికారి రత్నం,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కిష్టయ్య,క్రమశిక్షణ సంఘం సభ్యులు రాంచంద్రారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎం సీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి, పీఏసీసీఎస్ తాండూర్ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు సుబాకర్ రెడ్డి, పీర్ రెడ్డి,గోపాల్, సంజీవులు, గులాం హుస్సేన్ ,ఫారూఖ్, లక్ష్మణ్ ఠాగూర్,హైమద్, సురేందర్ గౌడ్, శ్రీ రాంగౌడ్,నర్సాగౌడ్, పర్వత రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి,తహశీల్దార్ శ్రీనివాస్,ఏఈ అక్షయ్ కుమార్,వర్క్ ఇన్సపెక్టర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.







# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరలి పోదు స్పష్టం చేసిన కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట్ జనవరి4 ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం మాలుతుమ్మెద శివారులో గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఎక్కడికి తరలి పోదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. శనివారం పార్టీ నాయకులు పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్ మాట్లాడుతూ కళాశాల తరలి పోకుండ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు యూనివర్సిటీ అధికారులతో సంప్రదిస్తున్నారని తెలిపారు. మాల్తుమ్మెద అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల తరలిపోవడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా, అక్కడ చదువుతున్న విద్యార్థులు బస చేయడానికి హాస్టల్ వసతి సక్రమంగా లేని కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని యూనివర్సిటీ అధికారులు ఈ కళాశాల ను తాత్కాలికంగా వేరే చోటికి తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈకళాశాలలో అడ్మిషన్ల పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ కానీ కారణం కూడా కాలేజీని వేరే చోటికి తాత్కాలికంగా తరలించడానికి యూనివర్సిటీ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మౌలిక వసతుల లేమితో పాటు అడ్మిషన్లలో తగ్గుదల కూడా ఈ సమస్యకు దారితీసిందని శ్రీధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో అవగాహన పెంచడం, కాలేజీకి అవసరమైన ప్రచారం చేయడంలో ప్రభుత్వ పరంగ చొరవ తీసుకోవడం లోపించిందని విమర్శించారు. ఈ వైఫల్యాలే ఈ కాలేజీని నిర్వీర్యంగా మార్చాయన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఈ విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఈ కాలేజీ మౌళిక వసతుల ఏర్పాటు, అడ్మిషన్ల విషయంలో జరిగిన పాపమంతా గత పాలకులదని శ్రీధర్ కూడా దుయ్యబట్టారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ తరలింపును ఆపడానికి ఎమ్మెల్యే ప్రయత్నాలు

మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ తరలింపును అడ్డుకునేందుకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ప్రయత్నిస్తున్నారని శ్రీధర్ గౌడ్ వివరించారు. ఈ నేపథ్యంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి లత, మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆల్దాస్ జానయ్య లతో ఎమ్మెల్యే ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. కాలేజీ తరలింపును ఆపడానికి ఆయన అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, క్రమ శిక్షణ సంఘం సభ్యులు రాం చంద్రారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎంసీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ గంగారెడ్డి,నాయకులు సుబాకర్ రెడ్డి,సంజీవులు,పీర్ రెడ్డి, గోపాల్,గులాం హుస్సేన్, లక్ష్మణ్ ఠాగూర్,హైమద్,సురేందర్ గౌడ్,శ్రీరాంగౌడ్, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు

## మొదటిసారి ఉపాధ్యాయ పదవి చేపట్టిన పాఠశాలకు బీరువా వితరణ

### - దేవునిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ముప్పవరపు ఉమకాంతరావ్ ఉదారత

ఎల్లారెడ్డి జనవరి 04 ప్రజా కలం ప్రతినిధి : తాను మొదటిసారి ఉపాధ్యాయ పదవి చేపట్టిన పాఠశాలకు విరాళంగా 9000 రూపాయల విలువ చేసే బీరువాను అందించాడు ఓ ప్రధానోపాధ్యాయుడు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలోని లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో 1983 లో ముప్పవరపు





ఉమా కాంతారావు మొదటిసారి ఉపాధ్యాయునిగా పనిచేశాడు. ప్రస్తుతం అతను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడిగా విధులు నిర్వహిస్తు న్నప్పటికి గత కొద్ది రోజుల్లోనే తన పదవి విరమణ ఉండడంతో, శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తన వంతుగా లైబ్రరీ పుస్తకాలు భద్రపరచుకోవడానికి ఓ బీరువాను ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పదవి బాధ్యతలు చేపట్టిన రోజుల్లో పాఠశాల పరిస్థితులు అతలాకుతలంగా ఉండేవని, నేటి విద్యార్థులకు పాఠశాల అనుకూలంగా మారిందని అన్నారు. ప్రతి విద్యార్థి మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశిరం, షఫీయొద్దీన్, ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వాగు పై వంతెన నిర్మాణ స్థలం పరిశీలన.

నాగిరెడ్డిపేట్ జనవరి4 ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం లో జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పోచారం ప్రాజెక్టు వెనుక వైపు గల వాగు పై నిర్మించ నున్న వంతెన స్థలాన్ని ఇరిగేషన్ ఎస్ఈ విద్యావతి పరిశీలించారు. శనివారం ఆమె నాగిరెడ్డిపేట్ మండలం పోచారం ప్రాజెక్టు నుండి యాసంగి పంటల సాగు కోసం నీటిని విడుదల చేయడానికి వచ్చిన సందర్భంగా ఈ స్థలాలను పరిశీలించారు. పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో వరద నీటితో నిండి పొంగి పొర్లి వాగు ద్వారా మంజీర నదిలో కలుస్తాయి. రోడ్డు విస్తరణలో భాగంగా ఈ వాగు పై వంతెన నిర్మాణం చేపడుతున్నారు.అలాగే పోచారం ప్రధాన కాలువపై కూడ వంతెన నిర్మించనున్నారు.ఈ రెండు స్థలాలను ఆమె పరిశీలించారు. ఈమె వెంట ఈఈ మల్లేశం,డీఈఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ అక్షయ్ కుమార్,వర్క్ ఇన్సపెక్టర్ యాదగిరి ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెం క్యాలెండర్ ఆవిష్కరణ

మోర్తాడ్ (ప్రజా కలం ప్రతినిధి) జనవరి 04:

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి పార్శిఅశోక్ వెూర్తాడ్ మండలంలోని పాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెం రూపొందించిన 2025 సంవత్సరపు క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. 2020 సంవత్సరం వాల్ క్యాలెండర్ లో ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో



జరిగినటువంటి, ఎన్సిసి,సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్, ఎడ్యుకేషనల్ టూర్,స్టూడెంట్స్ &టీచర్స్ ఫోటోస్ తో రూపొందించిన క్యాలెండర్ బాగుందని డిఇఓ పేర్కొన్నారు.ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో తల్లిదండ్రులకు నమ్మకం కలిగిస్తూ,నాణ్యమైన విద్యను అందించినట్లయితే విద్యార్థుల అడ్మిషన్స్ పెరుగుతాయని,ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరుగుతుందని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి. అశోక్ గారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పరీక్షల విభాగం అధికారి విజయ భాస్కర్, ఉన్నత పాఠశాల పాలెం ప్రధానోపాధ్యాయులు పల్లెపాటి. వేణుగోపాలరావు జిహెచ్ఎం,టిఎస్ జిహెచ్ఎం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్,రవీందర్ పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యాయులు మహేష్ కుమార్, చంద్రశేఖర్,రాజేందర్, సైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్ నాయకులు

గజ్వేల్:04 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్ తరపున కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమనికి గజ్వేల్ డివిజన్ ఆడియో అధికారి చంద్రకళతో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సివిల్ సప్లై సెక్షన్ అధికారి సారిక మరియు రేషన్ డీలర్ రాష్ట్ర సెక్రెటరీ షబానత బస్సు అజీజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెక్కల రమేష్, డివిజన్ ఉపాధ్యక్షులు వజీర్ ఖాన్, ములుగు మండల అధ్యక్షులు చంద్రం, మార్కుక్ మండల్ అధ్యక్షులు బాల్ నర్సయ్య, వర్గల్ మండల అధ్యక్షులు నర్సింలు, రాయపోల్ మండల అధ్యక్షులు ఆరేపల్లి నర్సింలు, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి చెప్యాల రాజు, సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి లక్ష్మణ్ గౌడ్, డివిజన్ మహిళ ప్రచార కార్యదర్శి చాడ తిరుమలమ్మ, బయ్యారం సీనియర్ డిలార్ నాగమణి బలనర్సయ్య ఇట్టి కార్యక్రమంలో పాల్గొని డివిజన్ రెవెన్యూ అధికారి చంద్రకళకి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఆజాద్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 04.

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదగా గజ్వేల్ పట్టణానికి చెందిన ఆజాద్ డిఫెన్స్ అకాడమీ యొక్క క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలో ఈ ప్రాంతం నుంచి ఎక్కువ మంది జాయిన్ అయ్యేటట్లు కృషి చేసి సంస్థను ఉన్నంత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీ కానుగంటి శ్రీనివాస్, చైర్మన్ నీల చంద్రం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, అనాజీపూర్ పార్టీ సీనియర్ నాయకులు రాయపోల్ హరికృష్ణ గౌడ్, కర్రోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్జిటియూ క్యాలెండర్ ఆవిష్కరించిన రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 04.

రాయపోల్ మండల వనరుల కేంద్రంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాయపోల్ ఎస్జీటీయూ మండల అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎస్.నరసింహ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకై ఎస్జీటీయూ ఏర్పడిందని ప్రతి ఉపాధ్యాయుడు ఎస్జీటీయూలో సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, కర్ణాకర్, తిరుపతి, అర్జున్, శ్రీకాంత్, మల్లికార్జున్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.




దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలు మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండరు నోటీస్
తేదిం 02.01.2025
PUB/0012

ఈ దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/ నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు ఇ-టెండరింగ్ విధానం ద్వారా ఓపెన్ టెండర్లు 27.01.2025న 15.00 గం.ల వరకు కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండరు నెం.ఎస్-ఎస్జి-36-2024-25-ఎఎంసి-డిజి-36 తేది. 02.01.2025. పని పేరు: నాందేడ్ డివిజన్లో రెండు సంవత్సరాల కాలానికి ఎస్ఎస్ఇ/ఎస్ఐజి/నాందేడ్ మరియు ఎస్ఎస్ఇ/ఎస్ఐజి/అకోలా సెక్షన్లో డీజిల్ జనరేటర్ సెట్ల వార్షిక నిర్వహణ కాంట్రాక్టు. సుమారు విలువ (రూ.): 8,96,320/-. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.): 17,900/- పూర్తి చేయు కాలం: 24 నెలలు. టెండరు ఫారం ధర: (రూ.). లేదు.

క్ర.సం.: 02. టెండరు నెం.ఎస్-ఎస్జి-36-2024-25-ఇఎల్-37 తేది. 02.01.2025. పని పేరు: నాందేడ్ డివిజన్లో రెండు సంవత్సరాల కాలానికి నాగర్సోల్ (ఎన్ఎస్ఎల్) స్టేషన్ వద్ద మేథ తయారీ ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ (ఇ.ఐ) సిస్టం యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్టు. సుమారు విలువ (రూ.): 15,31,640/-. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.): 30,600/- పూర్తి చేయు కాలం: 24 నెలలు. టెండరు ఫారం ధర: (రూ.). లేదు.

క్ర.సం.: 03. టెండరు నెం.ఎస్-ఎస్జి-36-2024-25-ఇఒఎల్బి-38 తేది. 02.01.2025. పని పేరు: నాందేడ్ డివిజన్లో లెవెల్ క్రాసింగ్ గేట్లు 12 నెంబర్లు: 7, 53, 39, 83, 99, 77, 125, 129, 121, 163, 29 & 171 (గూమ్టీతో) వద్ద ఎలక్ట్రికల్లీ ఆపరేటెడ్ లిఫ్టింగ్ బ్యారియర్ (ఇఒఎల్బి)తో మెకానికల్లీ ఆపరేటెడ్ లిఫ్టింగ్ బ్యారియర్ (ఎంఒఎల్బి) రీప్లేస్మెంట్. సుమారు విలువ (రూ.): 2,15,58,628/-. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ.): 2,57,800/- పూర్తి చేయు కాలం: 12 నెలలు. టెండరు ఫారం ధర: (రూ.). లేదు.

పై టెండరు 27.01.2025న 15.00 గం.లకు ముగుస్తుంది.

తదుపరి వివరాల కోసం దర్శించండి వెబ్సైట్: www.ireps.gov.in.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, నాందేడ్
A0018

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్లోడింగ్ కోసం వెబ్సైట్ http://www.ireps.gov.in లేదా www. scr.indianrailways.gov.in దర్శించండి



## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు జన్మదిన సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం

శామీర్ పేట / జనవరి 04 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు జన్మదిన సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు జన్మదినం సందర్భంగా మూడు చింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామ పరిధిలోని అనాధ ఆశ్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో అనాధలకు శనివారం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మన్మచారి, తాడెం స్వామి, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక చీరతో ఉరేసుకుని ఆత్మహత్య

శామీర్ పేట / జనవరి 04 ( ప్రజా కలం ప్రతినిధి ) :

బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం తుర్కపల్లి పరిధిలోని ఉమా శంకర్ రైస్ మిల్లులో పనిచేసుకుంటూ జీవిస్తున్న వెంకటరమణ, లక్ష్మీ దంపతుల కూతురు(16). ఓ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్నది. శుక్రవారం తలనొప్పిగా ఉందని స్కూలుకు వెళ్లలేదు. రోజు మాదిరిగానే రాత్రి పడుకుంది. శనివారం ఉదయం లేచి తన తల్లి బాత్రూంకి వెళ్లేసరికి బాత్రూంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. తన స్కూల్ నోటుబుక్కులో ఒక సూసైడ్ నోట్ లో "ఏంటి రా బాబు నా జీవితం పిచ్చి లేస్తుంది ఏమి రావు, ఎప్పుడు చూడు తినడం పడుకోవడం ఏంటి నా లైఫ్ అస్సలు నాకు నిజం గానే ఏమి రావా ఏంటి అసలు నా లైఫ్ మొత్తం ఇలానే వుంటుందా నాకు అంటూ ఎవరు లేరా నా జీవితం చచ్చి పోవాలనిపిస్తుంది అని వ్రాసి ఉంది." ఇది చూసిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్దమర్రి గ్రామంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల ప్రచార రథం ప్రారంభం

శామీర్ పేట / జనవరి 04 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ఉద్దెమర్రి లో అతిపురాతనమైన శ్రీ అక్కన్న మాదన్న శ్రీ విష్ణు శివాలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ కోరారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి లో అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయం లో ఈ నెల 10వ తేదీన జరిగే వైకుంఠ ఏకాదశి



ఉత్సవాల ప్రచార రథన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైకుంఠ ఏకాదశి విశిష్టతను తెలుపుతూ ప్రచారం చేసేందుకు నూతన రథాన్ని ప్రారంభించమన్నారు. రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల నుంచే కాకుండా, భాగ్యనగరం నుండి భక్తులు హాజరయ్యే విదంగా ఆలయం లో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఆలయ పూజారి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్

శామీర్ పేట / జనవరి 04 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నివాసంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శామీర్ పేట వరకు మెట్రో రైల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి, శామీర్ పేట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# యాదగిరిగుట్ట పట్టణంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్1104యూనియన్ పవర్ మెన్ డైరీ ఆవిష్కరణ

**-24 గంటలు ప్రజలకు సేవలు అందించే విద్యుత్ శాఖ ఉద్యోగుల సేవలు నిజంగా ప్రశంసనీయం**

**-ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించాలన్న గద్దె దించాలన్న అది విద్యుత్ శాఖ వల్లే సాధ్యం**

**-ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య**



**యాదగిరిగుట్ట, జనవరి 4 ( ప్రజా కలం ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణం లో లక్ష్మి నర్సింహ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ పవర్ మెన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల కన్వీనర్, నాగర్ కర్నూల్ లోక్ సభ సభ్యులు డా. మల్లు రవి , MLC శ్రీ కోదండరాం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం డైరీ క్యాలెండర్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి 24 గంటలు ప్రజలకు సేవలు అందించే విద్యుత్ శాఖ ఉద్యోగులు సేవలు నిజంగా ప్రశంసనీయం.ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చారు విద్యుత్ కార్మికులు. ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న, గద్ద ఎక్కించాలన్న అది విద్యుత్ కార్మికుల వల్ల సాధ్యం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి విద్యుత్ అధికారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, ప్రధాన కార్యదర్శి జి సాయిబాబా, 1104 యూనియన్ విద్యుత్ ఉద్యోగులు యూనియన్ నాయకులు ప్రముఖులు హాజరయ్యారు.



## బతుకమ్మ బండలో విద్యుత్ సమస్యలు తీరని ఉన్నాయి.

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్** : 125 గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ వల్ల స్థానికులకు కరెంటు కష్టాలు తీరనున్నాయి. బస్తీ వాసులతో కలిసి చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన అధికారులకు నూతన ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో శనివారం స్థానికులు కలిసి ట్రాన్స్ఫార్మర్ ని ప్రారంభించారు, ఈకార్యక్రమంలో మంజుల, చందన, సాయి, కిరణ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేడు తొలి ఉత్తమ విద్యార్థి 'ముక్తా సాళ్వే' జన్మదిన సందర్భంగా ప్రత్యేక వ్యాసం



**తొలి ఉత్తమ విద్యార్థి ముక్తా సాళ్వే'**

భారతదేశ చరిత్రలోనే వివక్షాపూరితమైన కులం, లింగ భేదాలను బహిరంగంగా ప్రశ్నించి, దానికి అక్షర రూపం ఇచ్చిన మొట్టమొదటి మహిళ 'ముక్తా (బాయి) సాళ్వే'. ఈమె శివాజీ, భాగన్ దంపతులకు 05.01.1840న పూణే సమీపంలోని ఒక గ్రామంలో జన్మించింది. బ్రిటిష్ వారి చెర నుంచి స్వాతంత్ర్యం సాధించాలి అనే సంకల్పాన్ని మొదటగా సంకల్పించి, ఎంతో మంది పోరాట వీరులను తయారుచేసిన ఆధ్యాత్మికాంతి గురు 'లహుజి రఘోజీ సాళ్వే' వస్తాద్ స్వయానా ఈమెకు పెదనాన్న.

ఆకాలంలో బలహీన వర్గాల వారికీ విద్యా అందని ద్రాక్ష. అందులో బాలికలకు విద్యా అనేది కలలో కూడా ఊహించుకోవడానికి అవకాశం లేదు. అప్పుడు లహుజి సాళ్వే అధ్యక్షతన 1847 డిసెంబర్, 25 రోజున పుణేలో మొదటి విద్యా మహాసభ జరిగింది. ఈ సభ తీర్మానం అనుసరించి, లహుజి శిష్యుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆధ్వరంలో బాలికల కోసం మొదటి పాఠశాల పూణేలోని భిడేవాడాలో 1848 సంవత్సరంలో ఏర్పాటు చేయగా, నిమ్నవర్గాలకై 3వ పాఠశాలను 1852 సంవత్సరంలో 'వెటల్ పేత్' లో ప్రారంభించడం జరిగింది. వీటి ఏర్పాటులో ఫాతిమా షేఖ్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేఖ్ సహాయం మరువలేనిది. ఈ పాఠశాల యందు సావిత్రి బాయి పూలే, ఫాతిమా షేఖ్ మొదటి మహిళా ఉపాధ్యాయులుగా పనిచేశారు.

అప్పటి కట్టుబాట్ల మూలంగా తల్లిదండ్రులు తమ అమ్మాయిలను ఆ పాఠశాలలకు పంపడానికి భయపడగా, లహుజి సాళ్వే వారినీ ఒప్పించడంతో పాటు, తన ఇంటి ఆణిముత్యం ముక్తా (బాయి) సాళ్వేను ఆ బాలికల పాఠశాలలో చేర్పించి అందరికి మార్గదర్శుడయ్యాడు. అంతేకాకుండా పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరికి తగిన రక్షణ ఏర్పాట్లు కూడా చేశాడు. లహుజి కల్పించిన రక్షణ మూలంగా, ఆ తర్వాత పూలే దంపతులపై అగ్రవర్ణాలవారు కన్నెత్తి చూడడానికి కూడా భయపడంతో, వారు తమ సమాజకళ్యాణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించగల్గారు.

బాలికల పాఠశాలలో చేరిన 8 మంది అమ్మాయిలలో ముక్తా సాళ్వే మొదటి విద్యార్థి. ఈమె పాఠశాలలో ప్రవేశం తీసుకోకముందే సమాజం అనే పుస్తకమును కుటుంబ సభ్యుల నుంచి నేర్చుకొని రావడం వలన, పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆ విషయాన్నీ అక్షర రూపంలో నేర్చుకున్నది. ఇతర ఉన్నత కులాలతో పోలిస్తే తన కులం మరియు సంఘం పట్ల సమాజం ఎలా ప్రవర్తించబడుతుందనే పంథాను మార్చుకోవాలని నిశ్చయించుకుంది.

ఈమె నిమ్నవర్గాల దుస్థితి మరియు దాని నుండి ఉపశమనం పొందు మార్గాల గురించి ''మాంగ్ మహారాచి దుఃఖవిశాయి" అనే పేరుతొ వ్యాసం రాసి, బడుగు బలహీన వర్గాలు మరియు స్త్రీలు ఎదుర్కొంటున్న అమానవీయ ఇబ్బందులు, అప్పటి క్రూర సమాజ కట్టుబాట్లను కళ్ళకు కట్టినట్లు వివరించింది. దీని మొదటి భాగం 15.02.1855 లో రాగా, రెండవ భాగం 01.03.1855లో "జ్ఞానోదయ" అను మరాఠీ పత్రికలో ప్రచురితం అయ్యింది.

ఆవె తన ఈ వ్యాసాన్ని భగవంతునితో మాట్లాడుతూ ప్రారంభిస్తుంది. ఓహ్ ! దేవుడా ! దయచేసి మాకు మా మతం ఏమిటో చెప్పండి? ఓ దేవా! నీ నిజమైన మతాన్ని మాకు బోధించు, దాని ప్రకారం మేమందరం మా జీవితాలను నడిపించగలం. ఒక వ్యక్తి లేదా ఒక వర్గంకు మాత్రమే ప్రత్యేక హక్కులు పొంది, మిగిలిన వారికీ ఎలాంటి హక్కులు లేని మతం ఈ భూమి నుంచి అంతరించిపోవాలి అని, ఈ అధిపత్యవర్గాల వారు వారి పెద్ద పెద్ద భవనాలు నిర్మించుటకు, ఇతరత్రా వాటికీ బలహీన వర్గాల భూములను ఆక్రమించి, భూములు లేకుండా చేసి మన జీవనాధారాన్ని దెబ్బకొట్టడంతో పాటు విద్య నుంచి దూరంచేసి, ఉపాధిలేక పేదరికంలో ఉండేటట్లు మన ప్రజలను తక్కువ స్థాయికి దిగజార్చి, జంతువులు కంటే హీనంగా చిత్రీకరించి, జీవించేటట్లు చేశారని అప్పటి వర్ణవ్యవస్థ, క్రూరసమాజ కట్టుబాట్లతో పడే బాధలను వివరించింది. పీష్వాల పరిపాలనలో పడే అమానవీయ బాధలను గురించి కూడా వివరించింది. మహిళల దుస్థితి గురించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలు శిశువులకు జన్మనిస్తున్నప్పుడు, వారి తలపై సరైన పైకప్పు (గృహం) కూడా ఉండదని, ఎండ, వాన మరియు చలిలో అవస్థలు పడుతున్నప్పుడు, జబ్బు వస్తే, వారికీ ఉచితంగా వైద్యం చేసేంత మానవత్వం ఉన్న వైద్యుడు మిలో ఎవరైనా, ఎప్పుడైనా ఉన్నారా? అని అధిపత్యవర్గాల వారిని నిలదీసింది.

ముక్తా తన వ్యాసంలో విద్యా యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పడంతో పాటు అతిముఖ్యమైనది అని చెప్పింది. "ఓ మాంగ్ మహార్ కులస్తుల్లారా, మీరు పేదవారు, అనారోగ్యంతో ఉన్నారు. జ్ఞాన ఔషధం మాత్రవే మిమ్మల్ని నయంచేస్తుంది, స్వస్థపరిస్తుంది. ఇది క్రూరమైన విశ్వాసాలు మరియు మూఢనమ్మకాలు నుంచి మిమ్మల్ని దూరం చేస్తుంది. మీరు నీతిమంతంగా మరియు నైతికంగా ఉంటారు. ఇది మీ దోపిడీని ఆపుతుంది. మిమ్మల్ని జంతువులలాగా చూసే వ్యక్తులు మీతో ఆలా ప్రవర్తించే ధైర్యం చేయరు. కావున దయచేసి కష్టపడి చదువుకోండి. చదువుకొని మంచి మనుషులుగా మారండి. కానీ నేను దీనిని కూడా నిరూపించలేను. ఉదాహరణకు మంచి చదువులు చదివిన వారు కూడా కొన్నిసార్లు చాలా చెడ్డ పనులు చేస్తూ మనల్ని ఆశ్చర్యపరుస్తారు."

అప్పటి పూణే అధికారి మేజర్ థామస్ క్యాండీ (బ్రిటిష్ ప్రభుత్వ అనువాదకుడు, విద్యావేత్త) ముక్తా యొక్క వ్యాసానికి ముగ్ధుడై, చాక్లెట్ లాంటి తీపి తినుభండారాలు ఇవ్వగా, ఆమె సున్నితంగా తిరస్కరించి, వాటి బదులుగా పుస్తకాలూ ఇవ్వండి, మా జీవితాలు మారుతాయి అని చెప్పగా, థామస్ క్యాండీతో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అప్పటి పూణే కలెక్టర్ భార్య కండ్లలో నుంచి అసువులు జారాయి. ఆ తర్వాత ఇరువురు, బ్రిటిష్ రాణికి ఉత్తరంలో ముక్తా గురించి, ఆమె న్యాయమైన డిమాండ్స్ మొదలగు వాటి గురించి వివరిస్తూనే, బడుగు బలహీన, బాలికల విద్య యొక్క ఆవశ్యకత గురించి, వాటి నదుపాయాల కల్పన గురించి వేడుకోవడం జరిగింది. తత్ఫలితంగా, బ్రిటిష్ వారు అప్పటి భారతదేశంలో అమలులో ఉన్న విద్యా వ్యవస్థలో ప్రక్షాళనకు పూనుకోవడం జరిగింది. ముక్తా సాళ్వే ముఖచిత్రంగా పాఠ్య పుస్తకాలు ప్రచురించాలని బొంబాయి విద్యా శాఖా ఉత్తర్వులు జారీ చేసింది. ఇది భారతదేశ చరిత్రలోనే మొదటి సంఘటనగా కీర్తి ఘడించింది.

ఈమె ఏ పాఠశాలలో అయితే విద్యాభ్యాసం చేసిందో, అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరి బాలికల విద్యకై కృషిచేస్తూనే, మహాత్మా జ్యోతిబా పూలే యొక్క 'సత్యశోధక సమాజ్'లో (1873 సెప్టెంబరు 24) క్రియాశీల పాత్రపోషిస్తూ, పూలే దంపతుల ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్ళే గురుతరభాధ్యతను కర్తవ్యనిష్ఠతో జీవితాంతం నిర్వహించింది.

ఆమె వ్యాసం అప్పట్లో విప్లవాత్మకమైనది. ఈ వ్యాసంలోని కొంత భాగం 1868 సంవత్సరంలో ఎన్.వి.జోషి యొక్క "పూణే వర్నన్" (మరాఠీ పుస్తకం), సూసీ తారు %డ% కే.లలిత యొక్క " విమెన్ రైటింగ్ ఇన్ ఇండియా: 100 బీసీ టు ప్రెజెంట్ ఇన్ 1991" అను ఆంగ్ల పుస్తకంలో కుడా ప్రచురించడం జరిగింది. ప్రగతిశీల రచయితలూ అని పిలవబడే వారు ఆధిపత్య సంస్కృతి ప్రభావంతో ముక్తా సాళ్వే యొక్క సాహిత్య సహకారాన్ని విస్మరించారు అనేది సత్యం. అనేక సార్లు అనువదించబడిన ఘాటైన ఆమె వ్యాసం, దళిత సాహిత్యంలో మొదటి రచనలలో ఒకటిగా ఖ్యాతిగాంచింది.

ఈమె వర్ణవ్యవస్థ ద్వారా బానిసలుగా ఉన్న ప్రజలను విముక్తి చేసే ఏకైక మార్గం విద్యా అని, ఇది కేవలం అక్షరాస్యతకు మాత్రవే పరిమితం కాదని, జ్ఞానాన్ని సేకరించడానికి ఉపయోగపడే సాధనం అని, బడుగు-బలహీన వర్గాలు, స్త్రీలు తమకు మంచి భవిష్యత్తును సృష్టించడానికి విద్యా మాత్రవే సహాయపడుతుందని గట్టిగా నమ్మింది. ఈమె నమ్మకాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆచరించి చూపెట్టి, విద్యా అనే జ్ఞాన సముపార్జన ద్వారా భారతీయులందరీ మంచి భవిష్యత్తుకు మార్గమును ప్రధానం చేశాడనే సత్యాన్ని ఒప్పుకోకతప్పదు.

18వ శతాబ్దములో కేవలం 3 సంవత్సరాల పాఠశాల విద్యాభ్యాసం ద్వారా 14 సంవత్సరాల వయస్సులోనే వివక్ష, అణచివేత లాంటి విస్తృత భావనలను అర్థం చేసుకొని, బలహీనవర్గాలపై ఆధిపత్య వర్గాలవారు చేస్తున్న క్రూరత్వాలను ప్రపంచానికి బహిర్గతం చేసి, విద్యా జ్ఞానవే అన్ని సమస్యలకు దివ్య ఔషధం అని మొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావురాలైన ముక్తా సాళ్వే 184వ జయంతి సందర్భంగా అందరికి నాణ్యమైన విద్యను అందించి, వారి ప్రకాశవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసి, ఆమె ఆశయాలను ముందుకు కొనసాగించాలని ఆశిద్దాం. శరణాత్.



**రచన: గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్, రాష్ట్ర అధ్యక్షులు, మాంగ్ సమాజ్ తెలంగాణ**

**మొబైల్ నెంబర్ : 8106549807**

# యాదాద్రి -నల్లగొండ జిల్లాలను అనుసంధానం చేస్తూ నకిరేకల్ టూ మోత్కూరు బస్సులు నడపాలి



అడ్డగూడూర్/జనవరి 04(ప్రజాకలం ప్రతినిధి)

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గార్లకు వినతి పత్రం అందజేసి గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించిన మానాయికుంట – గురజాల మూసి నది వంతెన పై ఎలాంటి రవాణా సౌకర్యాలు లేక అడ్డగూడూరు శాలిగౌరారం మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక ఎంపీ చామలకు కిరణ్ కుమార్ ఎమ్మెల్యే మందుల సామేల్ గార్లకు విన్నవించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ నకరేకల్ టు మోత్కూర్ వయా అడ్డ గూడూరు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తే మహాలక్ష్మి పథకంతో ఈ ప్రాంత ప్రజలకు కొంత ఉపయోగం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ప్రాంత విద్యార్థులు పై చదువుల కొరకు నల్గొండ సూర్యాపేట తదితర పట్టణాలకు వెళ్తారని అక్కడ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రోజు కళాశాలకు వెళ్లి రావడానికి ప్రయాణ సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచిన కూడా ఇక్కడ ప్రజలకు మహాలక్ష్మి ఉచిత పథకం మాత్రం లబ్ధి పొందడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారని వారు అభిప్రాయపడ్డారు . వినతి పత్రం స్వీకరించిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా మాట్లాడుతూ ఆర్టీసీ ఎండి సజ్జనార్ మాట్లాడి వెంటనే బస్సు ఏర్పాటుకు సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, చరణ్ మానాయికుంట గురుజాల గ్రామస్తులు చిప్పలపల్లి బన్నీ, గూని వెంకటయ్య , అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -మాదిగ కళా మండలి మండల కమిటీ ఎన్నిక
## -మాదిగలంతా అధిక సంఖ్యలో తరలిరావాలి

అడ్డగూడూర్/జనవరి 04(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిబ్రవరీ7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మాదిగ కళామండలి మండల కమిటీ ఏర్పాటుకొరకు సూర్యాపేట మాదిగ కళ మండలి జిల్లా అధ్యక్షులు ఎర్ర అందీప్ మాదిగ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చిప్పలపల్లి మల్లేష్ మాదిగ వంగూరి నరేష్ మాదిగ ఇంచార్జ్ లుగా హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో పలువురు మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ తలపెట్టిన ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి ఇంటినుండి మాదిగ బిడ్డ ఒక సైనికుడై తమ కళారుపాలను ప్రదర్శించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు మండల అధ్యక్షుడిగా బాలెంల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షుడిగా మేకల తరుణ్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా మందుల నవీన్ కుమార్ మాదిగ కార్యదర్శిగా బోడ యాదగిరి కోశాధికారిగా చిప్పలపల్లి తేజ సంయుక్త కార్యదర్శిగా ఊడుగు మల్లేష్ మాదిగ మిగతా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేయడం జరిగింది బాలెంల మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతం కోసం నా వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం.ఆర్.పి.ఎస్ అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్మాదిగ ఉపాధ్యక్షులు మందుల జానీ మాదిగ, జిల్లా రాకేష్,సీనియర్ నాయకులు దర్శనలా సతీష్ మాదిగ ఎడ్ల వెంకటయ్య మాదిగ,. బోనాల నరేందర్,గజ్జెల్లి కృష్ణ,చిప్పలపల్లి సుధాకర్ మాదిగ బుర్రు ప్రభాకర్ మాదిగ తీగల సైదులు ఊడుగు మారయ్య తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.షానూర్ బాబా

అడ్డగూడూర్ జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి ) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో శనివారం నాడు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు చింత సుధాకర్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశం లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం. డి.షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం



కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని , జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15వేలు అందించాలని తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అడ్డగుడూరు మండల అధ్యక్షులు చింత సుధాకర్, మండల కార్యదర్శి కట్కూరి వేణు, గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టియన్ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం మరువలేనిది: రవికుమార్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్లు రవికుమార్ పృద్వి, పాస్టర్స్ ఇంచార్జ్ గోడి శేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఐడిపిఎల్ ఎల్ ఎస్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ GHMC అన్ని డివిజన్లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వము అన్ని కులాలు, మతాలకు ప్రాంతాలు అతీతంగా ఏటువంటి భేదం లేకుండా చక్కటి పరిపాలన అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, సహకారంతో మన గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా మీకు చెందే విధంగా చేస్తామని వివరించారు. క్రిస్టియన్ మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో అన్ని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ పాస్టర్లు క్రిస్టియన్ లీడర్స్ క్రిస్టియన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అన్ని డివిజన్లో ప్రెసిడెంట్లు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా పాండురంగ స్వామి భజన మండలి 50 వ స్వర్ణోత్సవాలు

## - స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా గరికపాటి నరసింహారావు
## - ఆకట్టుకున్న గరికపాటి ఆధ్యాత్మిక ప్రవచనం





భూదాన్ పోచంపల్లి
జనవరి 04,( ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలో శనివారం మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణలో గల పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేకువజామున భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ ఆధ్వర్యంలో పాండురంగ స్వామి మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం స్వామి వారి అష్టోత్తర శతనామావళి పాండురంగ స్వామి చిత్రపటానికి పూలమాల కార్యక్రమంతో పాటు ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. పద్మశాలి సభా వేదిక వద్ద ఏర్పాటుచేసిన సమావేశ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి భజన సంకీర్తన పోటీలనుమున్సిపల్ చైర్మన్ చిట్టిపొల్లు విజయలక్ష్మి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. సాయంత్రం వేళ పద్మశ్రీ , అవధాన శారద డాక్టర్ . గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రభ చామృతం కార్యక్రమం దానికి అధిక సంఖ్యలో శ్రోతలు హాజరై ఆయన ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి భావన ద్వారానే ఆధ్యాత్మిక భావాలను ప్రపంచానికి ప్రవజిల్లుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ డాక్టర్ సీత సత్యనారాయణ, నాయకులు భోగ స్వామి, భజన మండలి ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరినాథ్ ,సభ్యులు గుర్రం యాదగిరి, గుర్రం సత్యనారాయణ, పుట్టబత్తిని లక్ష్మయ్య, సీత అంజయ్య, గుండు వెంకటేష్ ,భువనగిరి యాదగిరి, ఎలగందుల సదానందం , ఎలగందుల రవీందర్ ,నోముల అశోక్, చిట్టి మల్ల లక్ష్మీనారాయణ, గుత్తికొండ పెంటయ్య, కొంగరి గోపాలకృష్ణ, గుత్తికొండ నాగేశ్వర్, దేవరకొండ అశోక్ ,భారత బాలయ్య, ముసునూరి బాలరత్నం, కడివేరు నరేందర్ ,చెరిపెల్లి భాస్కర్ ,సకినాల సిద్దేశ్వర, గుర్రం కృష్ణ, భారత గిరి వాసు, ఆడపు బాలకృష్ణ, సీత పాండు ,సీత నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో పేలుడు..

## ఒకరి మృతి, ఏడుగురికి గాయాలు.........
## యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి

యాదగిరిగుట్ట. జనవరి 04 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దకందుకూరులో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు సంభవించింది. భారీ శబ్దంతో రియాక్టర్ పేలింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరు కార్మికులు కనకయ్య, ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ శబ్దంతో రియాక్టర్ పేరడంతో కార్మికులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. కంపెనీ యాజమాన్యం కూడా సైరన్ మ్రోగించి అలర్ట్ జారీ చేసింది.



# వలిగొండలో 10 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

వలిగొండ జనవరి 4 ప్రజాకలం:నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్న హెూటల్ నిర్వాహకులు నలుగురిపై సివిల్ సప్లై అధికారులు కేసు నమోదు చేశారు.10 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.వలిగొండ మండల కేంద్రంలోని పలు హెూటల్లో సబ్సిడీ గ్యాస్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావటంతో శనివారం సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేశారు. అక్కడ వినియోగంలో ఉన్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని హెూటల్ నిర్వాహకులపై ఈసి యాక్ట్ 6 (ఏ) కింద కేసు నమోదు చేసినట్లు ఏఎస్వో రోజారాణి,సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ బాలమణి తెలిపారు.



# శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కలిసిన కొలను హనుమంత రెడ్డి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

నూతన సంవత్సరం సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ -స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని బలపితం చేయాలని వారికి సూచించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంటోన్మెంట్ లో హోర్డింగుల తొలగింపు

## - గడువు ముగియడం,అక్రమ హోర్డింగుల గుర్తింపుము








**కాంటోన్మెంట్ జనవరి 4 ప్రజాకలం ప్రతినిధి**

కంటోన్మెంట్ నియోజకవర్గములో ప్రైవేటు హోల్డింగ్ పై అధికారులు కొరడాఝలిపారు.

కాలము గడిచి నియమాలను ఉల్లంఘించి ప్రకటనలు ఇస్తున్న ఆ హోర్డింగ్ లను అధికారులు తొలగించారు. నియోజక వర్గంలో వందకు పైచిలుకు హోర్డింగ్స్ ఉన్నాయి. కంటోన్మెంట్ బోర్డు నియమాలు, నిబంధనలు, ఇచ్చిన గడువు ముగియడంతో వాటిని అధికారులు దగ్గరుండి తొలగించినట్లు సమాచారం.

కాగా మరికొన్ని ప్రాంతాల్లో హోల్డింగ్స్ కొనసాగుతున్నాయి. వాటిపై కూడా అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో మరిన్ని హోల్డింగ్ లోను తొలగించే అవకాశం కనిపిస్తోంది. తాజాగా జూబ్లీ బస్ స్టేషన్ నుండి బొల్లారం వరకు అనుమతులు లేని హోల్డింగ్ సన్నింటిని కూడా అధికారులు తొలగించడం ప్రత్యేకం. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మేడ్చల్ వెళ్లే రూట్ లో కూడా హోల్డింగ్స్ పదుల సంఖ్యలో ఉన్నాయి వాటి పై అధికారులు చర్యలు తీసుకుంటారని చర్చ సాగుతోంది. గడిచిన కొద్ది రోజులుగా బోర్డు ఆదాయానికి గండి కొడుతూ విచ్చలవిడిగా హోల్డింగ్లను ఏర్పాటు చేసి ఆదాయాన్ని సొమ్ము చేసుకుంటున్న వారి ఆటలకు అధికారులు చెక్ పెట్టినట్లే అని స్పష్టంగా అర్థం అవుతుంది. అధికారులు ఇదే విధానంను కొనసాగిస్తే భవిష్యత్తులో బోర్డు ఆదాయం పెరిగే అవకాశం కనిపిస్తుంది.

# తొందరపడి ముందే కూసిన నేత

## మూడోసారి నామినేటెడ్ పదవి?



**కాంటోన్మెంట్ జనవరి 4 ప్రజాకలం ప్రతినిధి**

కాంటోన్మెంట్ నియోజిక వర్గంలో ఇంటర్నల్ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ఒక వైపు నామినేటెడ్ పోస్ట్ కోసం నేతలు సిగపట్లు పడుతున్నారు. బోర్డుకు రెండు పర్యాయలు నామినేటెడ్ పోస్ట్ ను అనుభవిస్తున్న రామకృష్ణ మరోసారి ఆ అదృష్టం తనకే దక్కుతుందని ధీమాతో ఉన్నారు.మరో అడుగు ముందుకువేసిన ఆయన అభిమానులు ఇలా ప్రచారం చేశారు. మరో నెల రోజులు గడువుంది. ఇలా ఉండగానే మళ్ళీ తానే ఈ పదవికి అర్హుడని పెద్ద ఎత్తున్న ప్రచారం చేసుకోవడంతో బీజేపీ కార్యకర్తలు, నేతల్లో కొంత సంతోషం,మరి కొందరిలో నిరాశ కనిపిస్తుంది.

రామకృష్ణ తీరును చూస్తే అలనాటి పాత పాట గుర్తుకు వస్తుంది. తొందరపడి ఓ కోయిలా ముందే కూసింది అన్నట్లు ఉంది. నిజానికి అయనకు కేంద్రం అవకాశం ఇస్తుందా లేదా అన్నది తెలియదు. మరో వైపు ప్రధాని మోడీ రాకకోసం ఆయన ఏపీ కి వెళ్లారు. అక్కడ మోడీ తో నేరుగా మాట్లాడుతారా? లేదా? తెలియదు. ఇక ఇప్పకే రెండు పర్యాయలు నామినేటెడ్ పదవిలో ఉన్నా అయనకు మరో అవకాశం లభిస్తుందా? లేదా అన్నది కాలమే చెప్పనుండి.

## చైనా మాంజాను అమ్మిన కలిగి ఉన్న చర్యలు

### నేరేడుమెట్ సిఐ సందీప్ కుమార్



మల్కాజిగిరి,జనవరి04, (ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వం నిషేధించినటువంటి చైనా మాంజను అమ్మినా మరియు కలిగియున్న క్రిమినల్ కేసులు రిజిస్టర్ చేస్తామని నేరేడ్మెట్ సీఐ ప్రదీప్ కుమార్ తెలిపారు.శనివారం వినాయక్ నగర్ ప్రాంతాలలో గల కైట్ షాపులను సిఐ పోలీస్ బృందంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా మాంజా పక్షులకు,మనుషులకు కూడా చాలా ప్రమాదకరంగా మారిందని గతంలో చైనా మాంజా వలన మనుషులకు కూడా తీవ్ర గాయాలు కావడంతో పాటు చనిపోయిన పరిస్థితులు ఉన్నాయని కాబట్టి చైనా మాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని తెలుపుతున్నామన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని వాళ్ళపై కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

# మౌలిక వసతుల కల్పనలో కార్పొరేషన్ పాలకమండలి పూర్తిగా విఫలం:బిజెపి.




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ప్రజలకు మౌలిక వసతుల కల్పించడంలో నిజాంపేట్ కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని బిజెపి నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ విమర్శించారు. శనివారం బిజెపి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీని కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత మౌలిక వసతుల కల్పనలో కార్పొరేషన్ పాలకమండలి పూర్తిగా విఫలమైందని, ఎమ్మెల్యే కార్పొరేషన్ కు వచ్చిన ప్రతిసారి కార్పొరేషన్ ఆదర్శ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తామని ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనే మా ధ్యేయమని గత ఐదు సంవత్సరాలుగా చెప్తున్నప్పటికీ గత గ్రామ పంచాయతీలుగా ఉన్న దానికంటే ఏ ఒక్క విషయంలోనూ మార్పు చెందలేదన్నారు. ఇక్కడ ఉన్న అవినీతి అధికారులు ఇబ్బడి ముబ్బడిగా ఇండ్ల పర్మిషన్లు వలన అక్రమ బిల్డింగులు పెరిగాయి, కానీ దానికి తగిన విధంగా మౌలిక వసతులు మాత్రం పెరగలేదని నగ్న సత్యం అన్నారు. మనందరికీ ఇంకా ప్రభుత్వ భూముల ఆక్రమణ గురించైతే చెప్పనవసరం లేదు, ఈనెల 27తో ప్రస్తుత పాలకమండలి పదవి కాలం పూర్తి అవుతుంది, ఈరోజే చివరి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఆశలతో ఏర్పడిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఐదు సంవత్సరాలలో ఇక్కడున్న పాలకమండలి ఒత్తిడి లేదా మరే ఇతర రాజకీయ కారణాలతో గాని అత్యధికంగా కమిషనర్లు రావడం మరి పోవడం, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీబీకి పట్టుబడడం, రెవెన్యూ అధికారులపైన కేసులు నమోదవడం వంటి ఎన్నో అద్భుతాలకు నిలయంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నిలిచిందని దుయ్యబట్టారు. కార్పొరేషన్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచిన కార్పొరేటర్లు రాష్ట్రంలో అధికారం మార్పు చెందగానే కార్పొరేషన్ అభివృద్ధి కోసమే అధికార పార్టీలో చేరినట్లు చెప్పుకొని ఇప్పటికి సంవత్సరం అవుతుంది, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో గాని ప్రస్తుత కాంగ్రెస్ లో అదే కార్పొరేటర్లు కొనసాగుతున్నారు. మళ్లీ ఈనెల 27 తర్వాత ఇదే కార్పొరేటర్లు అధికారం కోల్పోయిన తర్వాత మౌలిక వసతులు కల్పించండి అని ధర్నాలకు చేస్తారని ఎద్దేవా చేశారు. కాబట్టి ప్రజలందరూ దీనిని గుర్తించి ప్రజా అవసరాలకు అవసరమైన మౌలిక వసతులను రాబోయే రోజుల్లో ప్రత్యేక అధికారి ద్వారా అయినా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రస్తుత నిజాంపేట మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందించినట్లు బిజెపి తరఫున డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సచిన్, అశోక్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, స్పోక్స్ పర్సన్ సంతోష్, బీజేవైఎం అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేష్, నాయకులు అజయ్ కుమార్, ఒకటవ డివిజన్ అధ్యక్షులు కాటంరెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాకలం ఎఫెక్ట్

### ఎమ్మార్వో కార్యాలయం వద్ద

# బోర్డు ఏర్పాటు




**కాంటోన్మెంట్ జనవరి 4 ప్రజాకలం ప్రతినిధి**

కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్పల్లిలో ఉన్న తాసిల్దార్ కార్యాలయం వద్ద బోర్డు ఏర్పాటు చేసి ప్రజలకు ఎమ్మార్వో అండగా నిలిచారు. గడిచిన కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో ఎమ్మార్వో కార్యాలయం ఉన్నది అన్న విషయం చాలామందికి తెలియదు, ఎందుకు ప్రధాన కారణం ముందు ఎటువంటి సైన్ బోర్డు లేకపోవడమే అని స్థానికులు వాపోయారు. కాగా ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ కార్యాలయం పేరు తెలిసే విధంగా కార్యాలయ పేరుతో బోర్డు ఏర్పాటు ప్రజలకు దగ్గరయ్యారని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ప్రజా కలం ప్రచురించిన వార్తలకు స్పందించిన స్థానిక ఎమ్మార్వో అశోక్ బోర్డు ఏర్పాటు చేస్తామని వివరణ ఇవ్వగా, ఆ హామీని నెరవేరుస్తూ బోర్డు కార్యాలయం ఏర్పాటు చేశారు.

## మైన్ డైమండ్ షోను ప్రారంభించిన ప్రముఖ మోడళ్లు



**మల్కాజిగిరి,జనవరి04, (ప్రజా కలం ప్రతినిధి)**

ప్రముఖ వజ్రాభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం తమ ఏ.ఎస్.రావు నగర్ లోని షోరూంలో శుక్రవారం మైన్ డైమండ్ షోను ప్రముఖ మోడళ్లు అథిర,రిఫాత్,మనూష, కావ్య,సఫా,అరుణ,శివానిలు ఘనంగా ప్రారంభించారు.ఈ మైన్ డైమండ్ షో జనవరి 4వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని స్టోర్ హెడ్ పి.కే.షిహాబ్ తెలిపారు.మైన్ డైమండ్ ఫెస్టివల్ సందర్భంగా వజ్రాల విలువపై 25శాతం తగ్గింపు,పాత మైన్ డైమండ్స్ ఆభరణాల మార్పిడిపై 100 శాతం మార్పిడి విలువ పొందడానికి వినియోగదారులకు అవకాశం కల్పించామని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.మలబార్ గ్రూపు చైర్మన్ ఎంపీ అహ్మద్ మైన్ డైమండ్స్ గురించి తమ సందేశాన్ని వినియోగదారులతో పంచుకున్నారు.జీవితంలోని అసాధారణ క్షణాలకు మెరుపులు జోడించే లక్ష్యంతో నాణ్యత,ఖచ్చితత్వం, అంకితభావంలో బాగంగా మైన్ డైమండ్ షో ఓ నిదర్శనం అన్నారు.1993లో ప్రారంభించిన మలబార్ సంస్థ దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అనేక శాఖలుగా విస్తరించి ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన వజ్రాభరణాల సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. అలాగే మలబార్ సంస్థ ప్రజాసేవలో బాగంగా ఏటా తమ సంస్థ ఆదాయంలో నుండి కొంత మేర పేద ప్రజల సంక్షేమం కోసం తాగునీరు, పక్కా గృహాలు,విద్య,వైద్యం, మౌళిక వసతుల కోసం ఖర్చు చేస్తున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ పి.కే.షిహాబ్,మేనేజర్లు భాస్కర్,షాన్,విక్రమ్, మార్కెటింగ్ హెడ్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి,తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుని కలిసిన కార్పొరేటర్ నాయకులు

మల్కాజిగిరి,జనవరి04, (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర బిజెపి కార్యాలయంలో తెలంగాణ అధ్యక్షులు అధ్యక్షుడ,కేంద్ర మంత్రి కిషన్



రెడ్డిని,మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు తో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసినట్లు నేరేడ్మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు.ఇటీవల పార్టీ లో చేరిన కార్పొరేటర్ ను కిషన్ రెడ్డి శాలువాతో సత్కరించారు.మల్కాజిగిరి, నేరేడ్మెట్ లో పార్టీ పరిస్థితిలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి,ఉత్తమ్ రెడ్డి, శ్యామ్,రమేష్,అకారం సాయి,ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ డివిజన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పిన కార్పొరేటర్

మల్కాజిగిరి,జనవరి04, (ప్రజా కలం ప్రతినిధి)

నూతన సంవత్సరం సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సమక్షంలో డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రజలందరు సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు,గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com